0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 41 విశాఖపట్నం, 18 నవంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

పారిశ్రామిక వేత్తలకు సంపూర్ణ సహకారం : కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పరిశ్రమల ఏర్పాటుకు, నిర్వహణకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. తాత్కాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ సహృద్భావ వాతావరణంలో అన్ని రకాల ప్రక్రియలను పూర్తి చేస్తామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో భాగంగా సులభతర రీతిలో అనుమతులు జారీ చేస్తామని, సమస్యలేమైనా ఉంటే అక్కడిక్కడే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన డి.ఐ.ఈ.పి.సి. (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో పాటు పాల్గొన్న కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ముందుగా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి అజెండా అంశాలను వివరించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి తెలిపారు. సింగిల్ విండో విధానంలో పీఎంఈజీపీ కింద 130 దరఖాస్తులు అందాయని, వాటిలో 84 దరఖాస్తులకు అన్ని రకాల అర్హతలు ఉన్నాయని చెప్పారు. మరో 38 పరిశీలన దశలో ఉన్నాయని స్పష్టం చేశారు. పీఎంఈజీపీలో భాగంగా ఎం.ఎస్.ఎం.ఈ. పథకం కింద 111 దరఖాస్తులకు ఆమోదం తెలపాల్సి ఉందన్నారు. 46 రకాల పరిశ్రమలకు ప్రోత్సాహకాల కింద రూ.3,29,37,560లు సాంక్షన్ చేయాల్సి ఉందని చెప్పారు. ఈ

(మిగతా 2లో)

రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు
లోక్ నాయక్ సాహితీ పురస్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతిష్టాత్మక లోక్ నాయక్ సాహితీ పురస్కారం కింద ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ను ఎంపిక చేసినట్లు, రెండు లక్షల నగదు పురస్కారం అందజేస్తామని లోక్ నాయక్ ఫౌండేషన్ వైర్మన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం ఏయు

(మిగతా 2లో)

కొత్తకోట పోలీస్ స్టేషన్ సందర్శించిన డి. ఐ. జి హరి కృష్ణ

రావికమతం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం రావికమతం మండలం మేజర్ పంచాయతీ కొత్తకోట సర్కిల్ పోలీస్ స్టేషన్ ను ఈరోజు డి. ఐ. జి (హరి కృష్ణ) సందర్శించారు. అయన వెంట ఎస్. పి (మురళి కృష్ణ) డి ఎస్ పి (సుబ్బరాజు) కొత్తకోట సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డు పరిశీలించారు.ఈ సందర్భంగా వందన సమర్పణ లో పాల్గొన్నారు. అనంతరం క్రైమ్ రికార్డులు, కార్యాలయం పరిసరాలను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి. ఐ. జి హరి కృష్ణ పత్రిక విలేకరులు తో మాటాలాడుతూ జిల్లా లో క్రైమ్ రేట్ తగ్గుమొఖం పట్టిందని పోలీస్ వారు మెరుగైన సేవలు అందజేస్తున్నారని తెలిపారు. గంజాయి కి ముఖ ద్వారం గా ఉన్న ఏజెన్సీ పరిసర పోలీస్ స్టేషన్లు మరింత గంజాయి నిర్మూలనకు

(మిగతా 2లో)

జమ్మూ-కశ్మీర్‌లో ఉగ్రమూక చొరబాటుకు విఫలయత్నం

ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూ-కశ్మీర్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇక్కడి కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య శుక్రవారం (నవంబర్ 17) జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులను లష్కర్ తొయిబాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. ఇక్కడ నిర్వహించిన

(మిగతా 2లో)

మాకు ఎవరితోను పొత్తులుండవు : జగన్

వచ్చే ఎన్నికల్లో తోడేళ్లు ఏకం అయినా.. సింహం సింగిల్ గానే వస్తుందని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. తనకు ప్రజలతో మినహా మరెవరితోనూ పొత్తులు ఉండవని తేల్చి చెప్పారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రం లో అందరూ ఏకమై ప్రజలను మోసం చేసేందుకు అడుగులు వేస్తారని అప్రమత్తం చేసారు. ఈ ప్రభుత్వంలో మీకు మంచి జరిగిందా లేదా అనేదే కొలమానంగా తీసుకొని నిర్ణయానికి రావాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు.

ఇదే నా ధైర్యం: ఎలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. ఎన్నికల్లో తాను సింహం లాగా ఒంటరిగానే ముందుకొస్తానని ఎవరితోనూ పొత్తులు ఉండవని ముఖ్య మంత్రి జగన్ స్పష్టం చేసారు.

మీ బిడ్డకు ఈ ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసా..ఈ ధైర్యం మీ దగ్గరి నుంచే వచ్చింది. దేవుడిని నమ్ముతాను, మీ ఆశీస్సులపై ఆధారపడుతాను. ఇవే మీ బిడ్డకు ధైర్యం అంటూ జగన్ చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో అబద్ధాలు ఎక్కువవుతాయి, మోసాలు ఎక్కువవుతాయి. ఇదే చంద్రబాబు నోట్లో నుంచి, ఆయన గజదొంగల ముఠా, దత్తపుత్రుడు అందరూ ఏకమై ప్రజలను మోసం చేసేందుకు అడుగులు వేస్తారని జగన్ పేర్కొన్నారు.

కుట్రలు చేతకాదు : వాళ్ల మాదిరిగా అబద్ధాలు చెప్పడం తనకు చేతకాదని కుట్రలు చేయడం చేతకాదన్నారు. కుతంత్రాలు పన్నడం అంతకన్నా చేతకా

(మిగతా 2లో)

ఓటర్ల తొలగింపుపై పెరుగుతున్న ఆందోళన

ఆంధ్రప్రదేశ్ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఓట్ల పంచాయతీ నడుస్తోంది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు నకిలీఓట్లపై ఎన్నికల కమిషన్‌కు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నాయి. సుమారు ఆరు నెలలుగా రెండు పార్టీలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాకు పరస్పర ఫిర్యాదులు చేస్తున్నారు. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారంటూ రెండు పార్టీలు ఎవరికి వారు ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాదు రెండు నెలల క్రితమే ఇరు పార్టీల నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదులు చేసాయి. అయితే రాజకీయ పార్టీల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో.. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి చర్యలు తీసుకుంటున్నారు.

బోగస్ ఓట్లు, ఒకే డోర్ నెంబర్‌తో వందలాది ఓట్లు ఉండటం, మనుషులు లేకున్నా ఓటర్ ఐడీలు ఇస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు కొన్ని ఆధారాలను సీఈవోకు సమర్పించారు. మరోవైపు ఉరవకొండ, పర్చూరు నియోజకవర్గాల్లో ఓట్ల నమోదు, తొలగింపులో అక్రమాలు జరిగాయంటూ పలువురు అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది. అక్టోబర్ 21 వ తేదీ వరకూ డోర్ టు డోర్ వెరిఫై చేసిన తర్వాత ఇటీవల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను విడుదల చేసారు సీఈవో ముకేష్ కుమార్ మీనా.

గత నెల 27న

(మిగతా 2లో)

డీవీఈవోగా బి.రాధ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేవరాపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న బి. రాధ విశాఖపట్టణం జిల్లా డీవిఈవో (ఎఫ్.ఎ.సి)గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు కమిషనర్ బి. రాధకు విశాఖపట్టణం జిల్లా డీవీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఈ నెల 14న

(మిగతా 2లో)

ఘనమైన వేడుకగా స్వరూపానందేంద్ర జన్మదినోత్సవం

● శేష జీవితాన్ని అక్కడే గడుపుతానన్న స్వామీజీ ● విశాఖ ప్రాంతంలో ఇదే చివరి జన్మోత్సవమని ప్రకటన ● వేడుకగా విశాఖ శారదా పీఠాధిపతుల జన్మోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హైదరాబాద్ కోకాపేటలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక అధ్యయన కేంద్రంగా తీర్చిదిద్దుతామని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ప్రకటించారు. వచ్చే ఏడాది నుంచి ఆ అధ్యయన కేంద్రం లోనే ఉంటూ ఆదిశంకరుల వారి అద్వైత తత్త్వంపై పరిశోధనలు చేపడతానని స్పష్టం చేసారు. రానున్న జన్మోత్సవం కూడా అక్కడే జరుపుకుంటానని తెలిపారు. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి జన్మోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి గురువులకు పాద పూజ చేసి భిక్షావందనం సమర్పించారు. పలు ఆలయాల నుంచి వచ్చిన పండితులు, అధికారులు పీఠాధిపతులకు మహా ప్రసాదాన్ని

(మిగతా 2లో)

యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి

కరోనా అనంతరం చాలామంది టిపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.

ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.

క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా టిపిరితిత్తుల క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్నక్రిములు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.

సుమారు 35 ఏళ్లుగా విశాఖపట్టణంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న

పతంజలి యోగా కేంద్రం సందర్శించండి

పతంజలి యోగా కేంద్రం
చిరునామా : సత్యసాయి ఆర్డి ఎదురుగా, కల్యాణి మెస్ ప్రక్కన, ఉషోదయ బంక్లన్, ఎంవీపీ కాలనీ, విశాఖపట్టణం.
యోగా గురువులు : శ్రీ ఘట్టి వేద భాస్కరం
సెల్: 9440332250

యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

డైట్ కళాశాలలో నాగుల చవితి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (డైట్) కళాశాలలో శుక్రవారం ఉదయం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు కుటుంబ సభ్యుల సమక్షంలో కళాశాల ఆవరణలో గల పుట్ట వద్ద పూజలు నిర్వహించి కోడుగుడ్డు చిమ్మిడి, పాలు పోసి పూజలు చేడుకగా నిర్వహించుకున్నారు.

ఈ వేడుకల్లో దాడి వీరభద్రరావు పద్మావతి దంపతులు కుమారులు దాడి జగన్ ప్రభాకర్ దంపతులు, దాడి జైవీర్ దంపతులు, వైసీపీ పార్లమెంటు పరిశీలకులు దాడి రత్నాకర్ దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

క్షతగాత్రులను పరామర్శించిన ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరిసీతారామరాజు జిల్లా. పాడేరు మండలం. సలుగు పరిసర ప్రాంతాల నుండి రాజమండ్రి వెళ్తున్న వలస కూలీల వాహనం బోల్తా పడిన ఘటనలో ఒక గిరిజన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు అపస్మారక స్థితిలో ఉన్నారు.

పాడేరు మండలం సలుగు పంచాయితి రాయికోట గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం 20 మంది కూలీలను రాజమండ్రి వరి కోతకు తీస్కొని వెళ్తున్న బొలెరో వాహనం అదుపు తప్పి లోయలో దూసుకుపోయింది ఈ ఘటనలో ఒక గిరిజన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా..క్షతగాత్రులను పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్య నర్సింగరావు గారు..క్షణమే ప్రభుత్వ హాస్పత్రికి చేరుకొని బొలెరో ప్రమాద కుటుంబానికి అదైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా 24గంటలూ ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైద్యులకు నర్సింగరావు సూచించారు.

రంపచోడవరం ఎమ్మెల్యే ఇంటి వద్ద ఎస్సి మోర్చా భిక్షాటన

పాడేరు/రంపచోడవరం, (విశాఖ సమాచారమ్): ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు. గుడిసె దేవానంద్ ఆదేశాలు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ ఎస్సి మోర్చా అధ్యక్షుడు చింతా దుర్గారావు ఆధ్వర్యంలో శుక్రవారం యస్సి మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇంటిముందు చేపట్టిన భిక్షాటన కార్యక్రమం బాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగు లాపల్లి ధనలక్ష్మి ఇంటిముందు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరకు ఇంచార్జ్ గెల్లా కేశవ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. దళితులపై అవినితిని అరి కట్టేందుకు వైయస్సార్ పార్టీని ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెప్పారు అన్నారు వై. తిరుపతిరావు మండల అధ్యక్షుడు బాల రెడ్డి కే రామన్న దొర కే కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు కన్వీనర్ పాళ్యం. కార్యదర్శి మచ్చా. ఆదిశేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శనివారం 18-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం శరదృతువు
కార్తీక మాసం

తిథి : శు. పంచమి ఉ. 09.50
నక్షత్రం : ఉత్తరాషాఢ రా. 01.22
వర్జ్యం : ఉ. 10.19 ల 11.53

సింహాద్రి అప్పన్న స్వామిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సింహాచలంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ సతీ సమేతంగా ఈరోజు దర్శించుకున్నారు.

స్వామివారి ప్రత్యేక దర్శనం అనంతరం కప్ప స్తంభాన్ని వంశీకృష్ణ దంపతులు ఆలింగనం చేసుకున్నారు.

అనంతరం ఆలయ వేద పండితులచే ఆశీర్వచనం చేసి, ఆలయ అర్చకులు, అధికారులు స్వామివారి ప్రసాదాలను ఎమ్మెల్యే దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఘనమైన వేడుకగా స్వరూపానందేంద్ర జన్మదినోత్సవం

అందించారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడారు. తాను సన్యాసం స్వీకరించి 30 సంవత్సరాలు పూర్తయిందని, తెలుగునాట కీర్తి కాంక్ష లేకుండా శంకరాచార్య సంప్రదాయాన్ని అనుసరిస్తూ ఆధ్యాత్మిక విప్లవాన్ని సృష్టించేలా విశాఖ శ్రీ శారదాపీఠాన్ని తీర్చిదిద్దామని చెప్పారు. భారతావని హిందూత్వానికి మాత్రమే వేదిక కాదని, ప్రపంచానికి ఆధ్యాత్మిక వర్ధిల్లాలంటేదని అన్నారు. సమాజంలో లౌకిక జ్ఞానం పెరుగుతున్నా ధార్మికమైన ఆధ్యాత్మిక జ్ఞానం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేసారు. ధార్మిక తత్త్వం కనుమరుగు కాకుండా కొందరు బ్రాహ్మణోత్తములు వైదిక సదాచారాల ద్వారా కాపాడుతున్నారని ప్రశంసించారు. ఆదికంకరుల వారి అద్వైత తత్త్వంపై విదేశాల్లో సైతం అధ్యయనం జరుగుతోందని, దేశంలోను లౌకిక అధ్యయనం చేసేందుకు వీలుగా హైదరాబాద్ కోకాపేటలో రీసెర్చ్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తర్కం, మీమాంస, వ్యాకరణాల్లో పాల్గొంటూ అధ్యయనం చేసే పండితులకు వసతి సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసారు. కులం, మతం, జాతి చూడకుండా అద్వైత బోధనలు సాగిస్తామని చెప్పారు. తాను అధ్యయన కేంద్రంలోనే ఉంటూ పరిశోధనల్లో పాల్గొంటానని స్పష్టం చేసారు. ఇందుకోసం పీఠం బాధ్యతలను వచ్చే ఏడాది జన్మోత్సవంలో ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామికి అప్పగిస్తానని చెప్పారు. విద్యాధికులు అయిన స్వాత్మానందేంద్ర స్వామి ధర్మ పరిరక్షణ బాధ్యతలను చూసుకుంటారని వివరించారు. విశాఖ ప్రాంతంలో తనకు ఇదే ఆఖరి జన్మోత్సవం అవుతుందని, వచ్చే ఏడాది షష్టిపూర్తి కార్యక్రమాన్ని అధ్యయన కేంద్రం వేదికగానే చేసుకుంటానని అన్నారు.

అంగరంగవైభవంగా జన్మోత్సవం

స్వరూపానందేంద్ర స్వామి జన్మదినోత్సవాన్ని పీఠం భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పీఠ ప్రాంగణంలో అహర్నిశ, అయుష్మహోమాలను నిర్వహించారు. ప్రముఖ దేవాలయాలకు చెందిన పండితులు, అధికారులు స్వరూపానందేంద్ర స్వామికి ప్రసాదాలను అందజేసారు. టీటీడీతో పాటు శ్రీశైలం, శ్రీకాళహస్తి, అన్నవరం, సింహాచలం, కాణిపాకం, అరసవల్లి, మహానంది, కనకదుర్గ, అహోబిలం, యాగంటి, గండి క్షేత్రాల నుండి దేవతామూర్తుల ప్రసాదాలను అందించారు. ఆనవాయితీ ప్రకారం నిరుపేద మహిళలకు పెద్ద ఎత్తున వస్త్రదానం చేసారు. సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతి, భారత జట్టు క్రికెటర్ కే ఎస్ భరత్, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్ రాజ్, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్రెడ్డి. ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, అరకు ఎమ్మెల్యే పాల్గుణ, ఎమ్మెల్యే వానువల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, యానాం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు, దేవాదాయ శాఖ. ప్రిన్సిపాల్ సెక్రటరీ కరికల్ వలవన్, కమిషనర్ సత్యనారాయణ, విశాఖ కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ తదితరులు స్వరూపానందేంద్ర స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

విశాఖ శారదాపీఠంలో నాగులచవితి పూజలు

నాగులచవితి చవితి సందర్భంగా విశాఖ శ్రీ శారదాపీఠంలో నాగదేవతకు పూజలు నిర్వహించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల చేతులమీదుగా మీదుగా అభిషేకం జరిగింది. పంచామృతాలతో అభిషేకం చేసి నాగదేవత విగ్రహానికి హారతులిచ్చారు.

పారిశ్రామిక వేత్తలకు సంపూర్ణ సహకారం : కలెక్టర్

అంశాలన్నింటిపై చర్చించిన కమిటీ వాటికి ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకుంది. ఐడీపీ(ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ)పై సుదీర్ఘంగా చర్చించింది.

పరిశ్రమల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన పలు వివిధ అంశాలపై స్పందిస్తూ కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఆటో నగర్ పారిశ్రామిక వాడలో నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా పైప్ లైన్లకు మరమ్మతులు చేపట్టాలని, వారం రోజుల్లగా పనులు చేసి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్.వో.బి. నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, పీలైనంత త్వరగా టెండర్లు ఆహ్వానించి పనులు మొదలు పెట్టాలని చెప్పారు. పారిశ్రామిక వాడల్లో వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారుల సౌకర్యార్థం పబ్లిక్ స్టేసుల్లో టైల్డ్ కేర్, ఫీడింగ్ రూములను నిర్మించాలన్నారు. బిల్లుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తూ టెన్డాహకులకు, నిర్వాహకులకు తగిన విధంగా సహకారం అందించాలని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్వహిస్తున్న పరిశ్రమల తాలూక లావాదేవీలు, ఇతర ప్రక్రియలపై పర్యవేక్షణ అవసరమని, సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. తుంగ్లాం వద్ద ఏపీఐఐసీకి చెందిన భూమి నిరుపయోగంగా ఉందని తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎస్. త్రినాథ్, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, ఏడీ రమామణి, పలువురు టెన్డాహకులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రచయిత యండమూరి వీరేంద్రనాథ్కు లోక్ నాయక్ సాహితీ పురస్కారం

హిందీ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లోక్ నాయక్ ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారాలు ముగ్గురు విశిష్ట వ్యక్తులకు అందజేస్తామన్నారు. ఇందులో భాగంగా విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్యుడు ఇళ్ళ రామ సుబ్బా రెడ్డికి , బెంగళూరులో గల తెలుగు సంఘం అధ్యక్షుడు రాధా కృష్ణ రాజు , హైదరాబాదులో ఉన్న కవి విల్సన్

సుధాకర్ లకు రూ 50 వేలు పంతున లోక్ నాయక్ ఫౌండేషన్ నగదు పురస్కారంతో ఘనంగా సత్కరిస్తామన్నారు. వచ్చే ఏడాది జనవరి 18 న దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, హరివంశరాయ్ బచ్చన్ వర్ధంతి సందర్భంగా జరిగే లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం సభలో అందజేస్తామని తెలిపారు. అలాగే,

తనకు 70 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 24 న వాల్తేరు క్లబ్ లో పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మీడియా సమావేశంలో లోక్ నాయక్ ఫౌండేషన్ కార్యదర్శి ఆచార్య నల్లా బాబయ్య పాల్గొన్నారు.

కాత్తికోట పోలీస్ స్టేషన్ సందర్శించిన డీ. ఐ. జి హేలి కృష్ణ

కృషి చేసే విధంగా ప్రణాళిక లు సిద్ధం చేశామన్నారు . గంజాయి రవాణా చేస్తూ రెండో సారి పట్టుబడితే వారికి పీడీ యాక్టు కేస్ నమోదు చేస్తుమన్నారు . అలాగే నాటు సారా తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.కొత్తకోట గ్రామం లో ఉన్న సీసీ కెమెరా లు పునరుద్ధరణ కి చర్యలు చెప్పడతామని తెలిపారు.కొత్తకోట స్టేషన్ నుండి రావికమతం పోలీస్ స్టేషన్ సందర్శించి అక్కడ కూడా పండన సమర్పణ లో పాల్గొని రికార్డ్ లు పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట సర్కిల్ స్టేషన్ పరిధి లో రికార్డు పరిశీలించిన ఆయన పోలీస్ వారి పని తీరు బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ తో పాటు గా కొత్తకోట ఎస్ ఐ లక్ష్మణరావు, రావికమతం ఎస్ ఐ మహేశ్వర రావు సర్కిల్ లో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్లు , స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మూ-కశ్మీర్లో ఉగ్రమూక చొరబాటుకు విఫలయత్నం

ఆపరేషన్లో భారీమొత్తంలో పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం..

కుల్గాంలోని సామ్నో ప్రాంతంలో ఉగ్రవాద కదలికలపై భద్రతా దళాలకు ఇంటెలిజెన్స్ ఇన్పుట్ వచ్చింది. వెంటనే అప్రమత్తం అయిన భద్రతా దళాలు గురువారం రాత్రి స్థానికంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించింది. అదే సమయంలో ఓ ఇంటి నుంచి బెరెట్టా కాల్పులు జరిపాడు. దీంతో ఇరు వర్గాల మధ్య ఎన్కౌంటర్ జరిగింది. ఈ తనిఖీల్లో ఇప్పటి వరకు ఐదుగురు ముష్కరులను పోలీసులు మట్టుబెట్టారు. పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించింది. మృతి చెందిన ఐదుగురు ముష్కరులు లష్కరే తోయిబా గ్రూపుకు చెందిన వారు అయి ఉండవచ్చని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విధి కుమార్ బిర్డి మీడియాకు తెలిపారు. కుల్గామ్ జిల్లా డిహెచ్ పోరా పట్టణంలోని సామ్నో పాకెట్లో గురువారం మధ్యాహ్నం ఉగ్రవాదులతో ఎన్కౌంటర్ ప్రారంభమైందని ఆయన తెలిపారు.

కుల్గామ్ జిల్లా నెహామా గ్రామంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందడంతో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో కార్డన్ అండ్ సెర్చ్ కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతం చుట్టూ రాత్రి అంతటా భద్రతా బలగాలు గట్టి బందోబస్తు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. చీకట పడటం తోడే.. పకడ్దుందీ నిఘా మధ్య ఆపరేషన్కు విరామం ఇచ్చారు. మళ్లీ రెండో రోజు శుక్రవారం తెల్లవారుజామున ఇరుపక్షాల నడుమ కాల్పులు జరిగాయి. మొత్తం 18 గంటలపాటు ఈ ఎన్కౌంటర్ జరిగింది. ఈ క్రమంలో అయిదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. కాగా బుధవారం జమ్ముకశ్మీర్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. గురువారం స్థానిక పోలీసులు, సీఆర్పీఎఫ్ సైన్యం సంయుక్తంగా నిర్వహించిన 'ఆపరేషన్ కలి' తర్వాత చొరబాటు ప్రయత్నం విఫలమైంది. ఆ ప్రాంతంలో చొరబాటు యత్నించడం ఇది రెండో సారి. హతమైన ముష్కరుల్లో బషీర్ అహ్మద్ మాలిక్తో సహా మరో ఇగ్రవాది ఉన్నట్లు ఆర్మీ తెలిపింది. రెండు అసాల్ట్ రైఫిళ్లు, రెండు పిస్టల్స్, నాలుగు హ్యాండ్ గ్రెనేడ్లు, ఇతర ఆయుధాలు ఘటన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకున్నారు.

మాకు ఎవరితోను పొత్తులుండవు : జగన్

జగన్ వివరించారు. అబద్ధాలు ఆడడన్నారు. ఇది మాత్రం కచ్చితంగా గుర్తు పెట్టుకోండని జగన్ కోరారు. రైతుల భూ సమస్యకు పరిష్కారం చూపించామని, 2003 నాటి అసైన్డ్ భూములకు హక్కు కల్పిస్తున్నామన్నారు.

కౌత్తగా దీకేటి పట్టాలను అందిస్తున్నాం. పేదవాళ్లకు వెన్నుదన్నుగా ఉంటే పెత్తందార్లకు నచ్చుడం లేదన్నారు. పేదవర్గాల పట్ల బాధ్యతగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామన్నారు. మొదటి దశలో 18లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామని ముఖ్యమంత్రి వివరించారు.

మంచి జరిగితేనే ఈ 53 నెలల పాలనలోనే డీబీటీ ద్వారా రూ.2.40 లక్షల కోట్లు నేరుగా అందిస్తే...నాన్ డీబీటీ ద్వారా రూ.1.70 లక్షల కోట్లు అందించామని సీఎం చెప్పారు.మొత్తంగా రూ.4.10 లక్షల కోట్లు నా పేదల కోసం ఇవ్వగలిగామని చెప్పడానికి గర్వపడుతున్నట్లు వెల్లడించారు. ఈ రోజు రూ.4.10 లక్షల కోట్లుకు గాను ఇందులో దాదాపు 80 శాతం ప్రయోజనం ఈ పేద వర్గాలకే ఇచ్చామని వివరించారు.

చంద్రబాబు ఏనాడు కూడా ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదని చెప్పారు. తాను తీసుకొచ్చిన మంచి స్కీముల వల్లనో, లేక తాను చేసిన మంచి పనుల వల్లనో ఈ బాబు ఏనాడు కూడా సీఎం కాలేదని చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల కాలంలో చంద్రబాబు ఎంత మందిని మోసం చేశారో చూశాం. ఇవన్నీ గుర్తుకు తెచ్చుకోండని జగన్ సూచించారు.

ఓటర్ల తొలగింపుపై పెరుగుతున్న ఆందోళన

విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితాపై తాజాగా మళ్లీ తీవ్ర వివాదం మొదలైంది. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్లో అవకతవకలు జరిగాయంటూ ప్రధాన పార్టీలు ఆరోపిస్తున్నాయి. టీడీపీతో పాటు వైసీపీ కూడా పోటాపోటీగా ఫిర్యాదులు చేస్తోంది. ఒకే ఇంటి నంబర్తో వందలాది ఓట్లు ఉన్నట్లు, స్థానికంగా ఉండే కొంత మందిని ఓటర్ జాబితా నుంచి తొలగించారని, ఒకే వ్యక్తికి వేర్వేరు చోట్ల ఓట్లు ఉండటం వంటి ఆరోపణలు వస్తున్నాయి. అయితే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు డిసెంబర్ 9 వ తేదీ వరకూ గడువు ఉంది. దీంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా ప్రత్యేకంగా పరిశీలకులను నియమించింది ఎన్నికల కమిషన్.

తుది జాబితా తయారీ కోసం ఐఏఎస్ల నియామకం..

ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను అక్టోబర్ 27 వ తేదీన విడుదల చేసిన ఎన్నికల సంఘం. వీటిపై అభ్యంతరాలకు డిసెంబర్ 9 వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. ఆ తర్వాత డిసెంబర్ 10 నుంచి 26 వ తేదీ వరకూ అభ్యంతరాలను పరిష్కరించేందుకు గడువు పెట్టారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 4 వ తేదీ వరకూ బీఎల్ వో ల వద్ద ఉన్న వర్కింగ్ కాపీ వెరిఫికేషన్ ఉంటుంది. జనవరి 5వ తేదీన ఫైనల్ ఎస్ఎస్ఆర్ విడుదల చేయనున్నారు. ఈ లిస్ట్ ప్రకారమే ఎన్నికలు జరగనున్నాయి. అయితే పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నందున ఎలాంటి సమస్యలూ రాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2024 కోసం పరిశీలకులుగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను నియమించింది.

ఓటర్ల జాబితాలోని లోపాలు సరిదిద్దేలా జిల్లా ఎన్నికల అధికారులకు పరిశీలకులు దిశానిర్దేశం చేయనున్నారు. ఆయా అంశాలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి పరిశీలకులు రిపోర్ట్ ఇవ్వనున్నారు. ప్రతి జిల్లాలో డిసెంబర్ 9 లోగా ఓసారి, డిసెంబర్ 10 నుంచి 26వ తేదీలోగా రెండోసారి, డిసెంబర్ 27 నుంచి జనవరి 4వ తేదీలోగా మూడోసారి పర్యటించనున్నారు. స్థానికంగా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు.

శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ జిల్లాల పరిశీలకులుగా ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావును నియమించారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాలకు బి.శ్రీధర్ను నియమించారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలకు ఎన్.యువరాజ్ ఎంపిక చేసింది. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు పోలా భాస్కర్ను నియమించింది ఈసీ. కర్నూలు, అనంతపురం, సంద్యాల, సత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాలకు డి.మురళీధర్ను ఎన్నికల సంఘం పరిశీలకులుగా ఎంపికయ్యారు. రాష్ట్రంలో ఆయా పార్టీలు చేస్తున్న ఆరోపణలపై ఎన్నికల పరిశీలకుల నియామకం ద్వారా చెక్ పడుతుందేమో వేచిచూడాలి.

డీఎంఈవోగా బి.రాధ బాధ్యతల స్వీకరణ

ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జునను శుక్రవారం తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

విశాఖ సమాచారమ్

శనివారం 18-11-2023

60 దాటిన అదృష్టవంతులు

జపనీస్ పుస్తకం ప్రకారం, జపాన్‌లో, డాక్టర్ వాడా 60 ఏళు పైబడిన వారిని 'వృద్ధులు' అని కాకుండా 'అదృష్టవంతులు' అని పిలువడాన్ని సమర్థించారు.

డాక్టర్ వాడా 60 ఏళ్ల వారికి సలహా ఇచ్చారు.

"అదృష్టవంతుడు" అన్నదం యొక్క రహస్యం"34 వాక్యాలలో" ఇలా వివరించబడింది:

1. కదులుతూ ఉండండి.
2. మీరు చిరాకుగా అనిపించినప్పుడు, లోతైన శ్వాస తీసుకోండి.
3. వ్యాయామం చేయండి, తద్వారా శరీరం దృఢంగా అనిపించదు.
4. చేపలలో, ఎయిర్ కండిషనర్ ఆన్‌లో ఉన్నప్పుడు, ఎక్కువ నీరు త్రాగాలి.
5. మీరు నమలడం వల్ల మీ శరీరం మరియు మెదడు మరింత శక్తివంతంగా ఉంటాయి.
6. జ్ఞాపకశక్తి తగ్గుతుంది వయసు వల్ల కాదు, ఎక్కువ కాలం మెదడును ఉపయోగించకపోవడం వల్ల.
7. ఎక్కువ మందులు వేసుకోవాల్సిన అవసరం లేదు.
8. ఉద్దేశపూర్వకంగా రక్తపాటు మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించాల్సిన అవసరం లేదు.
9. మీరు ఇష్టపడేది మాత్రమే చేయండి.
10. ఏం జరిగినా ఇంట్లో ఎప్పుడూ ఉండకూడదు. ప్రతి రోజూ ఇంటి నుంచి బయటకు రావడమే కాకుండా నడవండి.
11. మీకు కావలసినది తినండి, కానీ నియంత్రణలో ఉంచండి.
12. ప్రతిదీ జాగ్రత్తగా చేయండి.
13. మీకు నచ్చని వ్యక్తులతో అదే విధంగా ప్రవర్తించవద్దు.
14. మీ ప్రియమైన వారిని జాగ్రత్తగా చూసుకోండి.
15. వ్యాధితో చివర వరకు పోరాడడం కంటే దానితో జీవించడం మంచిది.
16. కష్ట సమయాల్లో, ఇది ముందుకు సాగడానికి సహాయపడుతుంది.
17. ప్రతిసారీ, ఆహారం తిన్న తర్వాత, తప్పనిసరిగా కొన్ని గోరువెచ్చని నీరు త్రాగాలి.
18. మీరు నిద్రపోలేనప్పుడు, మిమ్మల్ని మీరు బలవంతం చేయకండి.
19. సంతోషకరమైన పనులు చేయడం అనేది మెదడును పెంచే ఉత్తమ చర్య.
20. మీ సన్నిహితులతో మాట్లాడుతూ ఉండండి.
21. మీకు సమీపంలో ఉన్న "ఫ్యామిలీ డాక్టర్"ని త్వరగా కనుగొనండి.
22. ఓపికగా ఉండండి, కానీ అతిగా ఉండకండి, లేదా మిమ్మల్ని మీరు ఎల్లవేళలా చక్కగా ఉండేలా బలవంతం చేయండి.
23. కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉండండి, లేకపోతే మీరు పాత అంటారు.
24. అత్యాశతో ఉండకు, ఇప్పుడు నీ దగ్గర ఉన్నదంతా మంచిది మరియు సరిపోతుంది.
25. మీరు మంచం మీద నుండి లేవవలసి వచ్చినప్పుడు, వెంటనే లేచి నిలబడకండి, 2-3 నిమిషాలు వేచి ఉండండి.
26. మరింత సమస్యాత్మకమైన విషయాలు, మరింత ఆసక్తికరంగా ఉంటాయి.
27. స్నానం చేసిన తర్వాత, బట్టలు ధరించేటప్పుడు గోడ నుండి మద్దతు తీసుకోండి.
28. మీకు మరియు ఇతరులకు ప్రయోజనకరమైనది మాత్రమే చేయండి.
29. ఈరోజు ప్రశాంతంగా జీవించండి.
30. కోరికలే దీర్ఘాయువుకు మూలం!
31. ఆశావాదిగా జీవించండి.
32. సంతోషకరమైన వ్యక్తి ప్రజాదరణ పొందుతాడు.
33. జీవితం మరియు జీవిత నియమాలు మీ స్వంత చేతుల్లో ఉన్నాయి.
34. ఈ వయస్సులో ప్రతిదీ ప్రశాంతంగా అంగీకరించండి!

మౌలిక సదుపాయాల కల్పనతో మెరుగైన వైద్య సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ శ్వాసకోస మరియు అంటువ్యాధుల ఆసుపత్రి ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులను ప్రధాన వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు వేచి ఉండేందుకు రూ.10 లక్షలతో నిర్మించిన వెయిటింగ్ లాంజ్, మరియు భోజన సదుపాయ గదులను ప్రారంభించారు. రూ. 17.5 లక్షలతో అభివృద్ధి చేసిన 16 పడకల రెస్పెరేటరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్టు , అదేవిధంగా నాలుగు లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన ఎ బి జి పరీక్ష యంత్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శ్వాస కోస ఆసుపత్రిలో సుమారు రూ. 65 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి నాడు-నేడు ద్వారా రాష్ట్రంలో ఆసుపత్రులలో సమూల మార్పులు తీసుకొస్తున్నారని, అదేవిధంగా జిల్లాలలో సిఎస్ఆర్ నిధుల ద్వారా అదనపు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఇక్కడ ఏర్పాటు చేసిన వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ఎన్ ఎ బి హెచ్ గుర్తింపు పొందిన ఛాతీ, మానసిక ఆసుపత్రులు:

రాష్ట్రంలో మొట్టమొదటిగా సారిగా ప్రభుత్వ ఆసుపత్రుల విభాగంలో విశాఖలో రెండు ప్రభుత్వ ఆసుపత్రులు ఎన్ఎబిహెచ్ గుర్తింపు పొందాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ శ్వాస కోశ, అంటువ్యాధుల ఆసుపత్రి మరియు మానసిక రోగుల ఆసుపత్రులకు ఎన్ఎబిహెచ్ గుర్తింపు లభించిందని కలెక్టర్ తెలిపారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది, వైద్యుల పనితీరు వల్ల ఇది సాధ్యమైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జేడిహెచ్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్, ఎ ఎం సి ప్రిన్సిపల్ బుచ్చిరాజు , ప్రభుత్వ శ్వాస కోశ సూపరింటెండెంట్ సునీల్ కుమార్ , ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బి.ఎ. నాయుడు, పలు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్

రిజిస్ట్రేషన్ నెం. AMC/VSP/DCO/2004/38 ✧ RBI Licence No. : UBD.HYD.AP 24P

47-9-16, 36 లైన్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530016.

ESTD : 1999

ఫోన్: 0891-2505888, 2721733

ప్రత్యేక సమావేశాల సభ నోటీసు

ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, విశాఖపట్నం యొక్క ప్రత్యేక మహాసభ సభ (248) యి దినుక అంశములు చర్చించి తీర్మానించుటకుగాను తేదీ.17-12-2023 ఆదివారం ఉదయం గం-9 లకు కళ్లెరిగి సంస్థేషన్ సమితి, పీతమ్మధారా, విశాఖపట్నం-530013 లో జరుగును. కావున ఈ మహాసభ సభకు బ్యాంకు సభ్యులు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

నిర్వహణాంశములు

1) బ్యాంకు వ్యాపార కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా విస్తరించుటకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ వారి అనుమతి పొందుట గురించి.

లైలా పెంబర్ 3 మ ఈ క్రింది విధంగా సవరణ చేయుటకు తీర్మానించుట గురించి

Bye-Law No.	As Existing	As Proposed for Amendment
3	The area of operation of The Maharaja Co-Operative Urban Bank Ltd.,Shall be confined to the entire revenue districts of Visakhapatnam,Vizianagaram, East Godavari,Srikakulam,West Godavari and Krishna Districts. (Old Districts)	The Area of Operation of The Maharaja Co-Operative Urban Bank Ltd., shall be confined to the entire state of Andhra Pradesh.

2) విశాఖపట్నం, కుంచర్లపాలెం లో సూపర్ మరియు అభివృద్ధి "Financially Sound and Well Managed (FSWM)" క్రింద 31 మార్చి 2023 కు ప్రారంభించుట గురించి.

3) 30 సెప్టెంబర్ 2023 తారీకి ఆడిట్ అయిన ఖర్చులను మరియు సవరించిన బడ్జెట్ ను ఆమోదించుట గురించి.

4) ఇతర విషయములు అధ్యక్షుల వారి అనుమతి తో.

బ్యాంకు పాలక వర్గ సభ్యుల అనుమతితో

స్థలం : విశాఖపట్నం

తేది : 15-11-2023

సం/-

రామకృష్ణంరాజు యం.

సమర్థింపుల అధ్యక్షులు

గమనిక

సభ్యులు గుర్తింపు కార్డుతో మహాసభ సభకు హాజరు కావలెను.

టెండర్ నోటీసు

GEM బిడ్ నెంబరు. GEM/2023/B/4166069

తేదీ. 13.11.2023

అయిదు క్వార్టర్లు: గూడ్స్ రవాణా సర్టిఫికేట్ ఓనర్ ఆక్యుపేటికి ప్రాసంగికత సర్టిఫికేట్ అండర్ సైడ్: టిన్ బాడీ LCV ట్రక్కు 13 FT LCV.

టెండరు విలువ: ₹18,03,360/-, బిడ్ సెక్యూరిటీ: ₹ 36,100/-, డిపాజిట్ మీద్ పీరియడ్: 48000, కాంట్రాక్టు కాలం: 2 సంవత్సరములు.

టెండరు మూగించు తేదీ మరియు సమయం: 11.12.2023లో 1100 గంటలు. మరియు

తెరచు తేదీ మ సమయం: 11.12.2023లో 1130 గంటలు.

మరిన్ని రూల్స్మరియు పూర్తి వివరములు లాలాంచు చేయుట https://gem.gov.in.

ఎప్పటి బాగా చేసిన వివరణ కొరకు సర్టిఫికేట్ గమనించి బలపిచిగాన మిందు వారుంతు కోరుచున్నము.

పీఓఎస్ పీఆర్ఓ ఎంఎస్ఎంఈ కాంట్రాక్టు (ఇ. టెండర్)

PR-7870/2/21-24

రెయిన్ బో హాస్పిటల్ లో ప్రపంచ నవజాతి శిశువు దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆరిలోవ హెల్త్ సిటీలో గల రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ లో ప్రపంచ నవ జాతి శిశువు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జన్మించిన 20 మంది నవజాతి శిశువుల విజయాన్ని వారి తల్లిదండ్రులతో పాటు హాజరైన అతిథుల సమక్షంలో వేడుకగా శుక్రవారం హాస్పిటల్ లో జరుపుకుంది. డా. విశాల్. వై.కొలే, డా. అన్వేష్ అమిటి, డా. బాల శ్రీలత పులి, జై. రాగసుధ, డా. శైజ, డా. నిహారిక, అల్లు, డా.సరోజ నేతృత్వంలో వైద్య బృందం మాట్లాడారు. సమగ్ర సంరక్షణ పొందిన నెలలు నిండకుండా జన్మించిన శిశువుల అసాధారణ ప్రపంచ థ్రీ మెచ్యూరిటీ డే జరుపుకోవడం మా లక్ష్యం అని అన్నారు.

ఈ 20 మంది నెలలు నిండకుండా జన్మించిన శిశువులు సాధించిన పురోగతి మైలురాళ్ళకు మేము ఎంతో గర్విస్తున్నాము.

వైద్య సహాయాన్ని అందించి, ఎక్కువ మంది శిశువులను రక్షించి, మరింత మంది చిన్నారుల కుటుంబాలలో చిరునవ్వులు అందించటమే మా లక్ష్యమని పేర్కొన్నారు.

ఓటర్ల సవరణ ప్రక్రియ లో వచ్చిన ఫారం 6,7,8 లను వెంటనే ప్రాసెస్ చేయాలి

విజయనగరం: ఓటర్ల సవరణ ప్రక్రియ లో వచ్చిన ఫారం 6,7,8 లను వెంటనే ప్రాసెస్ చేయాలని, 10 నుండి 15 రోజుల మధ్య లో డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. 15 రోజులు దాటి పెండింగ్ ఉన్నవారికి నోటీసు లను జారీ చేస్తామని అధికారులు. ఈ.ఆర్.ఓ లు, ఎ ఈ ఆర్ ఓ లతో శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫారం 6,7,8 క్లెయిమ్ ల పరిష్కారం, ఓటర్లు జనాభా నిష్పత్తి స్ట్రీ పురుష ఓటర్ల నిష్పత్తి, ఎసిక్ కార్యుల జనరేషన్, వార్తా పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తల పై చర్యలు తదితర అంశాల పై సమీక్షించారు. దరఖాస్తులు అంది 30, 45 రోజులు దాటి పెండింగ్ ఉన్న ఫారాలను ఈ సోమవారం లోగా క్లియర్ చేయాలని ఆదేశించారు. రిజెక్ట్ కొట్టిన వాటికి సహేతుకమైన కారణాలను కూడా అప్లోడ్ లో అప్లోడ్ చేయాల తెలిపారు. అనామోలీస్ ఫారాలన్నీ నవంబర్ 30 లోగా పూర్తి చేయాలని పూర్తి చేయాలని సూచించారు. 18, 29 సంవత్సరాల ఓటర్ల సంఖ్య జిల్లాలో తక్కువగా ఉండని అర్హత గల యువకులు ఇంకా 6800 మంది ఉన్నారని, వారిని గుర్తించి ఓటర్లు గా చేర్పించాలని తెలిపారు. వచ్చే 10 రోజుల్లో ఈ విషయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పత్రికల్లో ఓటర్ల జాబితాల పై వచ్చే ప్రతికూల వార్తల పై ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి విచారణ జరిపి అందుకు తగ్గ చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల తొలగింపు, నమోదు మరీ ఎక్కువగాను, తక్కువగాను ఉన్న చోట ఎ ఈ ఆర్ ఓ లు వ్యక్తిగతంగా బాధ్యత తీసుకొని పర్యవేక్షించాలని తెలిపారు. ఈపి రేషియో, జెండర్ రేషియో అసాధారణంగా ఉన్న చోట ఇంకో సారి తనిఖీ చేయాలన్నారు.

వచ్చే వారం లో రోల్ అబ్జర్వేర్ క్యామల రావు జిల్లాలో పర్యటించనున్నారని, బి.ఎల్.ఓ లు వారి వద్ద ఉన్న రిజిస్టర్ లన్నీ అప్టేట్ చేసుకోవాలని తెలిపారు. ఎ ఈ ఆర్ ఓ లు బి.ఎల్.ఓ లకు రిజిస్టర్ల నిర్వహణ పై అవగాహన కలిగించాలని తెలిపారు. డిసెంబర్ నెల లో 2 రోజులు పాటు ఎన్నికల కమిషన్ అధికారులు జిల్లాలో పర్యటిస్తారని, ఎన్నికలకు సంబంధించిన అధికారులంతా జాగ్రత్తగా పని చేయాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, ఈ.ఆర్.ఓ లు వెంకటేశ్వర రావు, సుధా రాణి, నూక రాజు , ఎన్నికల విభాగం ఎ.ఓ శ్రీకాంత్, డి.టి లు పాల్గొన్నారు.

18 ఏళ్ళు నిండిన వారందరిని ఓటర్లు గా చేర్పించాలి :

అంతకు ముందు కలెక్టర్ వెబెక్ ద్వారా అన్ని కాలేజి ల ప్రిన్సిపాళ్ళ తో మాట్లాడుతూ , 19 ఏళ్ళు నిండిన యువతను ఓటర్లు గా చేర్చడానికి ఎన్నికల కమిషన్ 4 కట్ ఆఫ్ తేదీలను ఇచ్చిందని తెలిపారు. 1 జనవరి 2024 , 1 ఏప్రిల్ 2024, 1 జూలై 2024, 1 అక్టోబర్ 2024 నాటికి 18 ఏళ్ళు నిండుతున్న వారంతా ఓటర్లు గా చేరుటకు అర్హులేనని, వారందరిని గుర్తించి జాబితాలను సిద్ధం చేసుకొని, ఓటర్లు గా చేర్పించడానికి దరఖాస్తులను అందజేయాలని అన్నారు. యువతను ఓటర్ గా చేర్చడం లో కళాశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

భూసమస్యలు పరిష్కరించడంతో పాటు నిరుపేదలకు భూమి పంపిణీ చేస్తుంది: జిల్లా కలెక్టర్

కాకినాడ (విశాఖ సమాచారమ్): సుదీర్ఘకాలంనాటి భూ సమస్యలన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతోపాటు నిరుపేదలకు భూమి పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. భూమి పంపిణీ, భూమి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో జరిగింది. ఎలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు భూమి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలు తిలకించేలా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినా కలెక్టర్ కార్యాలయం లోని వివేకానంద హాల్ నుండి హాజరైన జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా .

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కొరకే భూమి పంపిణీకే ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ అన్నారు. దీర్ఘ కాలం సమస్యలకు సైతం ప్రభుత్వం పరిష్కార మార్గం చూపిందన్నారు. దశాబ్దాలుగా భూమి అనుభవిస్తున్న వారికే హక్కు పత్రాలను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ముఖ్యంగా భూముల 6 సర్వే

ప్రక్రియతో సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారమవుతున్నాయని తెలిపారు. జిల్లాలో 3264 మంది భూమిలేని లబ్ధిదారులకు 2649.69 ఎకరాలు భూమి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందులో తుని మండలం నుండి 33 మంది లబ్ధిదారులకు 45.62 ఎకరాలు, కొటనందూరు మండలంలో 550 మంది లబ్ధి దారులకు 300.04 ఎకరాలు, శంఖవరం మండలంలో 233 మంది లబ్ధిదారులకు 180.41 ఎకరాలు, రౌతులపూడి మండలంలో 1646 మంది లబ్ధిదారులకు 1379.84 ఎకరాలు, ప్రత్తిపాడు మండలంలో 357 మంది లబ్ధిదారులకు 306.31 ఎకరాలు, కిర్లంపూడి మండలంలో 44 మంది లబ్ధిదారులకు 25.54 ఎకరాలు, జగ్గంపేట మండలంలో 44 మంది లబ్ధిదారులకు 411.93 ఎకరాలు అసైన్ లాండ్ భూమి లేని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో 2003 సంవత్సరానికి పూర్వం అసైన్ చేసిన భూములు 22 ఏ నుండి తొలగించి జిల్లాలో 110 గ్రామాలలో 3073 మంది లబ్ధిదారులకు 3347.72 ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ భూములపై లబ్ధిదారులకు పూర్తి హక్కు లభిస్తుందని కలెక్టర్ వివరించారు.

జిల్లాలో స్మశాన వాటికలు లేని గ్రామాలను గుర్తించి 2.30 ఎకరాల భూమిని గ్రామ పంచాయతీలకు అప్పు చెప్పడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు .ఈ భూములను ఆయా మండలాలలో సమావేశాలు నిర్వహించి లబ్ధిదారులకు నేరుగా పట్టాలు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొంతమంది లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలను జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, ఏం ఎల్ సి కర్రి పద్మశ్రీ, కుడా మాజీ చైర్ పర్సన్ రాగి రెడ్డి చంద్రకళ దీప్తి, డి ఆర్ ఓ కె.శ్రీధర్ రెడ్డి, మీడియా అందజేయడం జరిగింది .

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, ఏం ఎల్ సి కర్రి పద్మశ్రీ, కుడా మాజీ చైర్ పర్సన్ రాగి రెడ్డి చంద్రకళ దీప్తి, డి ఆర్ ఓ కె.శ్రీధర్ రెడ్డి, కాకినాడ ఆర్ డి ఓ ల . కిషోర్ , తాసిల్దార్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన నిర్వహణకు అధికారులు సమాయత్తం కావాలి

కాకినాడ (విశాఖ సమాచారమ్): జిల్లాలో చేపట్టబోతున్న సమగ్ర కుల గణన సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కులగణన ప్రక్రియ నిర్వహణకు తీసుకోవలసిన చర్యలు, గృహ నిర్మాణాల గ్రౌండింగ్, అడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు, వై ఏపీ నీడ్స్ జగన్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, జగనన్న పాలవెల్లువ పథకం కింద పాడి రైతులకు రుణాల మంజూరు, జగనన్న విద్యా దీవెన పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఉమ్మడి బ్యాంకు ఖాతాలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కులగణన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు సమాయత్తం కావాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో సచివాలయం, వాలంటీర్ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఇంటింట సర్వే నిర్వహించాలన్నారు. కులగణన వివరాలు నమోదు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్ ను రూపొందించడం జరిగిందని దీని వినియోగంపై సిబ్బందికి త్వరలోనే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టా పొందిన లబ్ధిదారులచే సూరు శాతం గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అడుదాం ఆంధ్రా కార్యక్రమానికి సంబంధించి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిల్లో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఈ నెల 20 నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు కిట్ల పంపిణీ, క్రీడా మైదానాలు, క్రీడా శిక్షకుల ఎంపిక వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోటీలు జరిగే ప్రదేశాల్లో తప్పనిసరిగా వైద్య శిబిరాలు, ఇతర ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన భవనాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమం కింద మహిళా పాడి రైతులకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు మండల స్థాయిలో రుణమేళాలు నిర్వహించి బ్యాంకు రుణాలు మంజూరు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూతన మార్పులకు అనుగుణంగా తల్లి, విద్యార్థికి కలిసి ఒకే బ్యాంకు ఖాతా ఉండాలన్నారు. ఆయా బ్యాంకుల అధికారులతో సంప్రదించి వెంటనే మార్పులు చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీపీవో పీ.త్రినాథ్, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డీఆర్డీఎ పీడీ కె.శ్రీరామణి, జేడీ సోషల్ వెల్ఫేర్ డీపీ రమణ మూర్తి, సెర్జామ్ సీఈవో బి. శ్రీనివాస కుమార్, ఎల్డీఎం సీహెచ్ఎస్.ప్రసాద్, అర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు ఎం.శ్రీనివాసు, బి.సత్యనారాయణ మూర్తి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక సాధికార యాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పీతల గోవింద ఆధ్వర్యంలో 22వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీ బహిరంగ సభ సామాజిక సాధికార యాత్ర శనివారం జరగబోయే విశాఖ తూర్పు నియోజకవర్గం బస్సు యాత్ర షెడ్యూల్, కార్యక్రమం గురించి, సచివాలయం కన్వీనర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి కార్యక్రమం దశాదిశా నిర్దేశించి చెప్పడం జరిగింది.

2 వేలు టు 25 వేల కోట్లు.. సుబ్రతా రాయ్ ఎదుగుదల.. పతనం

2 వేలు టు 25 వేల కోట్లు..! అవును.. కిందిస్థాయి నుంచి ఉన్నత శిఖరాలకు ఎదిగిన సుబ్రతో రాయ్ వ్యాపార ప్రస్థానం ఇది.!! చిన్న సంస్థగా మొదలైన సహారా ఇండియా గ్రూప్.., 12 లక్షల మంది ఉద్యోగులు ఉన్న అతిపెద్ద ప్రైవేట్ కంపెనీగా ఎదిగింది. కానీ.. రెండే రెండు ఫిర్యాదులతో.. సహారా సామ్రాజ్యానికి బీటలు వారాయి. సుబ్రతో రాయ్ జీవన ప్రయాణంలో ఎదుగుదల.. పతనం.. అసలేం జరిగింది?

పరవాడలో ఘనంగా నాగుల చవితి

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో శుక్రవారం అధిక సంఖ్యలో నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, మహిళలు, భక్తులు పుట్టల వద్ద నాగదేవతకు పాలు గుడ్లు ప్రసాదం, పసుపు కుంకుమ పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గండివారు పుట్టల వద్ద వంటలు ఏర్పాటు చేసుకొని రోజంతా ఉత్సాహంగా జరుపుకున్నారు.

డిప్యూటీ సీఎం స్వగ్రామంలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): నాగుల చవితి పర్వ దినాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు స్వగ్రామం తారువ గ్రామంలో భక్తి శ్రద్ధలతో సతీసమేతంగా జరుపు కున్నారు. పండ్లు, ఫలహారాలు, గుడ్లు, చింతపండు, తంగేడు పూలు నాగేంద్రునికి నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీ క్షేత్రంలో సంతాన లక్ష్మికి పంచామృత అభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మీ సమేత ఇశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంతాన లక్ష్మికి పంచామృత అభిషేకాలు,అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. చేదమండ్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ అచార్యులు ,చామర్తి శ్రీనివాస రమేష్ అచార్యులు సంయుక్తంగా సంతాన లక్ష్మికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు, నీరజా మన్సే, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఎన్నికల ప్రక్రియ సీరియస్ గా తీసుకోండి

ఫారం 6,7,8 పెండింగ్ క్లియర్ చేయండి ఎలక్షన్ ఆపరేటర్ పై డిఫెండయితే చర్యలు

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రక్రియను సీరియస్ గా తీసుకోవాలని. కంప్యూటర్ ఆపరేటర్ మీద ఆధారపడితే సహించేది లేదని, అటువంటిపై వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ విని హాలు నుండి తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఫారం 6, 7.8 ఫారంలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారంలు 30 రోజులు దాట పెండింగ్ లో ఉన్న వాటిపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని ఆదేశించారు. అదేవిధంగా జీరో డోర్ నెంబర్లు, ఎటిజి ఓటర్లు, ఒకే ఇంటిలో పది మందికన్నా ఎక్కువ ఉన్న ఓటర్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించి బూత్ లెవల్ అధికారులకు పంపి విచారణ జరిపించి మూడు రోజుల్లో తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డెత్ కేసులుంటే వాటిని తొలగించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ముందు ఎవరూ అతీతులు కాదని, సీరియస్ చర్యలు ఉంటాయని అందరూ ప్రొఫెసనల్ గా వ్యవహరించాలని సూచించారు. రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.

సంయుక్త కలెక్టర్ జె. శివ శ్రీనివాస మాట్లాడుతూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో తప్పులున్నాయని పలు రాజకీయ ప్రతినిధుల నుండి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో తహసీల్దార్లు సంబంధిత బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించి విచారణ జరిపించాలని ఆదేశించారు. ఇటీవల కలెక్టర్ చొరవతో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి 18 వేల పైగా వింటి ఓటర్లను నమోదు చేయటం జరిగిందని, ఇంకా మిగిలి ఉంది నమోదుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా. జీరో డోర్ నెంబర్లు, ఒకే ఇంటిలో పది మందికన్నా ఎక్కువ ఉన్న ఓటర్లకు సంబంధించిన వివరాలతో నివేదిక అందజేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యు అధికారి పి. అంబేద్కర్, మండలాల నుండి సబ్ కలెక్టర్లు వి. అభిషేక్, శుభం బన్సాల్, మండల తహసిల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సమావేశానికి బీసీ సంఘాలను పిలవకపోవడం శోచనీయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కులగణన సమావేశానికి బీసీ సంఘాలను ఆహ్వానించకపోవడం శోచనీయమని అల్ ఇండియా బీసీ ఫెడరేషన్ విశాఖ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు విల్లూరి పైడారావు అన్నారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన కుల గణన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామ యూనిట్ గా వెనుకబడిన తరగతుల జనాభా లెక్కలు తేల్చాలని పైడారావు అన్నారు. కులాల వారిగా జనాభా లెక్కలు తయారు చేయాలంటే సుమారు ఒక సంవత్సరం పడుతుందని డిసెంబరు జనవరిలో ఎన్నికల నొటిఫికేషన్ వస్తే ఈ జీవో అటుకెక్కుతుందని దీనివలన ప్రభుత్వం ఓట్లు కోసంమోసం చేయడం తప్పితే మరి ఏమీ లేదని పైడారావుఅన్నారు. బీహార్లో నితీష్ కుమార్ ప్రభుత్వం సంవత్సరం క్రితమే కులగణన లెక్కలుపూర్తి చేసిందని ఎన్నికలలో వెనుకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యత వచ్చే విధంగా ఆయన చిత్త శుద్ధితో బీసీ గణాంకాలు చేయించారని పైడారావు అన్నారు.రాష్ట్రంలో 76% వరకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు ఉన్నాయని కేవలం 24 పర్సెంట్ ఉన్న అగ్రవర్ణాల వారే రాజ్యాధికారం చేజిక్కించుకుంటున్నారని వెనుకబడిన వర్గాల వారిని ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని పైడారావు అన్నారు.కుల గణన జీవో ప్రకారము ఎన్నికల ముందు జనాభా లెక్కలు తేలితే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని పైడారావుఅన్నారు

ఈ సమావేశానికి అధికార పార్టీ వెనకబడి తరగతుల వారికి ఎక్కువ అహ్వానాలందాయని బీసీ సంఘాలకు వేటికి అహ్వానాలు పంపించకపోవడం బాధాకరమనిఅన్ని సంఘాలతో మళ్ళీ సమావేశం కలెక్టర్ ఏర్పాటు చేసి అందరూ సూచనలు తీసుకోవాలని పైడా రావుప్రకటనద్వారా కోరారు.

దిబ్బ వీధి నాగేంద్ర స్వామిని దర్శించుకున్న పట్టణ సీఐ మోహన్ రావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నాగుల చవితి ఉత్సవాల్లో భాగంగా పట్టణం లోని దిబ్బ వీధి శ్రీ నాగేంద్ర స్వామి ఆలయం వద్ద వారం రోజులుగా అత్యంత ఘనంగా సాంస్కృతి కార్యక్రమాలు తాడు పెద్ద సేవలో కోలాటకాలు ఘనంగా జరిగాయి. నాగుల చవితి నీ పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అనకాపల్లి పట్టణ సీఐ దాడి మోహన్ రావు నాగేంద్ర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సీఎం మోహన్రావును సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం మోహన్రావును ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డేడ రోషన్ కుమార్ శాలువతో సత్కరించారు. ఎల్లప్ప సత్యనారాయణ జ్ఞాపకను అందజేశారు. కార్యక్రమంలో శ్రీ సీతారామ దేవస్థానం చైర్మన్ గాడ్ బాస్కర రావు, మద్దాల కృష్ణారావు, ఎల్లపు గోవింద, కొణతాల త్రినాథ, మద్దాల క్రాంతి కుమార్, మద్దాల జగది, మద్దాల వరహా నూకేశ్వరరావు, మద్దాల వంశి సాయికుమార్, ఎల్లపు భార్గవ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

18 న వారణాసిలో 25 వేల హెూమ కుండాలతో విశ్వశాంతి మహాయజ్ఞం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజ శ్రేయస్సు, ప్రపంచ శాంతి లక్ష్యంగా డిసెంబర్ 18 న వారణాసిలో 25 వేల హెూమ కుండాలతో విశ్వశాంతి మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు విహంగం యోగ సందేశ్ ప్రతినిధులు సుమిత్ కుమార్ ఓజా,సుశీల్,యోగేష్ లు తెలిపారు. శుక్రవారం విశాఖ సమాచారం సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాయజ్ఞం వివరాలు వెల్లడించారు.విహంగం యోగ సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు సఫల దేవ్ మహారాజ్ ఆశీస్సులతో విజ్ఞాన్ దేవ్ మహారాజ్,స్వతంత్రదేవ్ మహారాజ్ ల నేతృత్వంలో ఇరవై ఐదువేల హెూమ కుండాలతో,వేలాది మంది బుర్విక్కులతో అత్యంత నిష్ఠగా మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు తెలిపారు.విశ్వ శాంతి మహాయజ్ఞంలో పాల్గొనడానికి ప్రధాని నరేంద్రమోదీ,ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ అంగీకారం తెలిపారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18 సాయంత్రం అనగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు గురుద్వార్ సమీపంలోని స్మార్ట్ ఇన్ హెూటల్ లో విజ్ఞాన్ దేవ్ మహారాజ్,స్వతంత్రదేవ్ మహారాజ్ లు విహంగం యోగా పై సత్సంగం,మెడిటేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలిపారు.విశాఖ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు.మరిన్ని వివరాలకు 9912785999, 9989720331, 9440188502 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో కపిల్ అగర్వాల్,రాఘవేంద్ర మిశ్రా పాల్గొన్నారు.

దోమల నివారణకు గంభుషియా చేపల విడుదల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు నీటి ఆవాసాలలో గంభుషియా చేపలను విడుదలకు సర్వం సిద్ధం చేశామని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు నగరంలో ప్రబలకుండా దోమల నివారణకు ఈ సీజన్లో 20 లక్షల గంబుషియా చేపలను విడుదల చేసేందుకు 7130 నీటి ఆవాసాలను గుర్తించి విడుదల చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటివరకు 8 లక్షల గంబుషియా చేపలను నీటి ఆవాసాలలో జివిఎంసి మలేరియా విభాగం ద్వారా విడుదల చేయడం జరిగిందని, ఈ వారంలో 6 లక్షల గంభుషియా చేపల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని కమిషనర్ తెలిపారు. గంభుషియా చేపలు విడుదల ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధులను కలుగజేయు ఎనాఫిలాస్, ఏడిస్ దోమల సంఖ్య గణనీయంగా తగ్గించి దోమకాటు నుండి ప్రజలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టామని తెలియజేశారు.

ఈ సీజన్లో దోమలు ఎక్కువగా వృద్ధి చెందే అవకాశం ఉన్నందున నీటి ఆవాసాలలో దోమ లార్వా అధికంగా ఉంటుందని భావించి ముందస్తు ప్రణాళిక చర్యలుగా ఈ గంభుషియా చేపలను నీటి ఆవాసాలలో విడుదల చేయడం ద్వారా దోమల వృద్ధిని సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో గల నివాసితులు ప్రతి ఇంటిలో దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని, ప్రతి శుక్రవారం ఏరిగా నీట నిల్వలను ఖాళీ చేసి ఆరబెట్టి డ్రైడే పాటించాలని నగర ప్రజలను కమిషనర్ కోరారు.

అరుణాచలం కొత్తగా వెళ్లేవారికి సలహాలు

1. అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసే వారు ఎక్కడ నుంచి మొదలు పెడతారు అక్కడికి చేరుకోవడంతో నే గిరిప్రదక్షిణ పూర్తి అవుతుంది '

రాజగోపురం దగ్గరి నుంచి నడక మొదలు పెట్టి తిరిగి అక్కడికి చేరుకోవడం ఈ ప్రదర్శన పూర్తి అవుతుంది అని భావించకండి .

మీరు ఎక్కడినుంచి గిరి ప్రదక్షిణ మొదలు పెట్టిన కచ్చితంగా అక్కడ ఒక వినాయకుని గుడి అయినా ఉంటుంది .అక్కడ స్వామికి నమస్కరించి మొదలుపెట్టవచ్చు '

2. గిరిప్రదక్షిణ అనేది కచ్చితంగా ఎడమవైపున మాత్రమే చేయాలి " కుడివైపున కరుణగిరి కి దగ్గరలో ఉండే కుడి మార్గం లో సూక్ష్మరూపంలో యోగులు ' సిద్ధులు ' దేవతలు ప్రదక్షిణలు చేస్తారట . అందువలన కుడివైపున ప్రదక్షిణ చేయరాదు .

3. అరుణాచలం వెళ్లే ప్రతి వారు కచ్చితంగా పది రూపాయల నోట్లు పీలైనంత ఎక్కువ తీసుకుని వెళ్ళండి .

ఎందుకంటే ప్రతి ఆలయంలో పది రూపాయలు దక్షిణగా వేసిన ప్రతి భక్తునికి విభూది ప్యాకెట్ లు ఖచ్చితంగా ఇస్తారు .

4 . దర్శనానికి గిరిప్రదక్షిణ కి వెళ్లేటప్పుడు రెండు చిన్న చిన్న డబ్బాలను తీసుకుని వెళ్ళండి .ప్రతి ఆలయంలో ఇచ్చే విభూది ఆ చిన్న డబ్బాలో తీసుకోవచ్చు .

5. ఎముకలు అరిగి పోయిన వారు యమ లింగం దగ్గర ఇచ్చే విభూతి ఔషధంగా తీసుకుంటే దాని ఫలితం అమోఘం అని చెబుతారు .

6. నైఋతి లింగం దగ్గర మంత్ర సాధన చేసుకునేవారు కచ్చితంగా అక్కడ జపం చేసుకుంటే వెయ్యి రెట్లు ఫలితం ఉంటుంది ' ఏ మంత్రము లేనివారు పంచాక్షరి మంత్రాన్ని జపించుకోవచ్చు .

7. ప్రదక్షిణ మొదలుపెట్టే ముందు గాని ' మధ్యలో గాని ఎక్కువ ఆహారం తీసుకుని మొదలు పెట్టవద్దు " భుక్తాయాసం వలన అడుగులు ముందుకు పడవు . ఖాళీ కడుపుతో చేసే గిరిప్రదక్షణ వేగవంతంగా ఉంటుంది .

8. సమూహంగా గిరి ప్రదక్షిణ చేసే కంటే ఏకాంతంగా చేసే గిరిప్రదక్షణ చాలా ప్రశాంతంగా అద్భుతంగా ఉంటుంది .

9. గిరి ప్రదక్షిణ చేసే సందర్భంలో ఎక్కువసార్లు కూర్చోవడం వలన నరాలు పట్టి నడక వేగం తగ్గిపోతుంది '

మాక్సిమం కూర్చోకుండా నిలబడి గానీ ' తప్పనిసరి పరిస్థితుల్లో బెంచీపై పడుకోండి " కూర్చోవడం అన్న చాలా ఇబ్బందులు ఉంటాయి .

10. కరోనా అనంతరం కొబ్బరికాయలు పట్టుకొని దర్శనానికి వెళ్లే వారు ' అరుణాచలేశ్వరుని దర్శనం అనంతరం బయటకు వచ్చిన తర్వాత ఎడమవైపు కార్తుల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఉంటాయి . అక్కడ మీరు ఇచ్చిన కొబ్బరికాయలు కొట్టి గోత్ర నామాలు చదివి విభూతి ప్రసాదంగా ఇస్తారు . లేకపోతే అక్కడ ఖచ్చితంగా మీ గోత్రనామాలు చదవరు.

11. ఆలయ ప్రాంగణంలోకి మనం అడుగుపెట్టిన తర్వాత

ఎడమవైపున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఉంటుంది.

కచ్చితంగా దర్శనం చేసుకోండి .

12. కొంచెం ముందుకు వెళ్ళిన తర్వాత పెద్దపెద్ద పిల్లర్లతో అతి పెద్ద మండపం ఉంటుంది '

ఆ మండపంపై కి వెళ్లి కొంచెం ముందుకు వెళితే పాతాళ లింగం ఉంటుంది .

రమణ మహర్షి వారు అక్కడే తపస్సు చేసారు .

13.రాజ గోపురానికి కుడివైపున అనుకొని ఒక పెద్ద స్టేజ్ లాగా ఉంటుంది . అది అరుణాచలేశ్వరుడి ఆస్థాన ఏనుగు బృందావనం .

14 ' ఉత్తరం వైపు ఉండే ప్రధాన గోపురం నుంచి ఒకసారి వెళ్లి రావాలని శాస్త్రం ' అది ఇది మహా భక్తురాలైన అమ్మాణి అమ్మన్ అని ఆవిడ కట్టించిన గోపురం .

15. రెండవ ప్రాకారానికి ఎడమవైపున అతిపెద్ద కాలభైరవుని విగ్రహం గల ఆలయం ఉంటుంది .తప్పకుండా దర్శనం చేసుకోండి .

16 ' అదే ప్రాంగణంలో కుడివైపున మారేడు చెట్టు ఉంది దాని క్రింద రాతితో చెక్కిన అతి పెద్ద త్రిశూలం ఉంటుంది .

17. అమ్మవారి ఆలయంలో కూడా పది రూపాయల దక్షిణగా వేస్తే అమ్మవారి కుంకుమ ప్రసాదం ఇస్తారు .

18 ' అగ్ని లింగానికి ' రమణ మహర్షి ఆశ్రమానికి మధ్యలో దక్షిణామూర్తి ఆలయం ఉంటుంది . చాలా పెద్ద విగ్రహం ' అత్యంత శక్తివంతమైన విగ్రహం '

అరుణాచల శివుడిని దక్షిణామూర్తి స్వరూపంగా కొలుస్తారు .

ఒకవేళ మీరు గురువారం రోజున అక్కడ ఉంటే ఖచ్చితంగా దీపం వెలిగించండి . రూపాయలకు శెనగల దండ అమ్ముతారు . మీ ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటే శెనగల దండలను స్వామివారికి సమర్పించండి . అది స్వామి వారి మీద వేస్తారు .

19. శివసన్నిధి రోడ్ లో కొంచెం ముందుకు వెళ్లి కుడివైపు తిరిగితే రామ్ సూరత్ బాబా ఆశ్రమం ఉంటుంది '

చాలా చాలా బాగుంటుంది . ఎంత ప్రశాంతంగా అంటే అంత ప్రశాంతంగా ఉంటుంది .

రమణ మహర్షి వారి ఆశ్రమంలో కి వలె ఇక్కడ కూడా చాలా పాజిటివ్ వైబ్రేషన్స్ ఉంటాయి .

ఇక్కడ

ఉదయం టిఫిన్ ' మధ్యాహ్నం భోజనం ఉచితంగా పెడతారు.

విదేశీయులు కూడా సామాన్యులతో పాటు లైన్ లో ఉండి ప్రసాదం స్వీకరిస్తారు .

ఒకసారి అక్కడి ప్రసాదం స్వీకరించండి

20. ఆది అన్నామలై కి దగ్గరలో ' అర్ధనారీశ్వర దెంపుల్ వెనుక మన తెలుగు వారి ఆశ్రమం '

అన్నపూర్ణ దేవి ఆశ్రమం ఉంది . ఇక్కడ పెట్టి భోజనం ఒక్కసారైనా కచ్చితంగా తిని తీరవలసిందే '

అన్నపూర్ణమ్మ ప్రసాదం కడా అద్భుతంగా ఉంటుంది . మన తెలుగు వారిది కడా అదరణ ఎక్కువ !

ఓం అరుణాచలేశ్వరాయ నమః

గోవాడ షుగర్ కు 12. 30 కోట్లు మంజూరు

చోడవరం, (విశాఖ సమాచారమ్): గోవాడ సుగర్స్ కష్టాలు గట్టెక్కాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రత్యేక కృషి మూలంగా ప్రభుత్వం 12 కోట్ల 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. వీటితో చెరకు రైతుల బకాయిలు, రవాణా ఖర్చులు, సిబ్బంది జీతభత్యాలు చెల్లిస్తారు. దీంతో షుగర్స్ కష్టాలు గట్టెక్కినట్టునని పలువురు అభిప్రాయపడుతూ ఎమ్మెల్యే ధర్మశ్రీ ని అభినందిస్తున్నారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితుడు పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం చినతిన్నార్ల గ్రామంలో ఈనెల 5 వ తేదీన 12 సంవత్సరాల మైనర్ బాలికపై 50 సంవత్సరాల పై బడిన కామాంధుడు లైంగిక వేధింపులకు , అత్యాచారానికి పాల్పడటం జరిగింది.బాధిత బాలిక తల్లిదండ్రులు నక్కపల్లి పోలీసు స్టేషన్లో తమ కుమార్తె కు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసి 13 రోజులౌతున్నా నిందుడు ను నేటికీ కూడా అరెస్టు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని, అన్యాయానికి గురైన ఆడ బిడ్డ కు న్యాయం చేసే తీరిక లేకుండా నక్కపల్లి పోలీసులు కార్పొరేట్ హెటిరో డ్రగ్స్ మండుల కంపెనికి సేవ చేసే పనిలో బిజిగా ఉన్నారని, పేదలకు, బాధితులకు న్యాయం చేసే పని కంటే ధనవంతులకు సేవ చేయడమే పోలీసులు డ్యూటీ గా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు తెలిపారు.వెంటనే నిందుతుడును వెంటనే అరెస్టు చేసి పోక్స్ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలిక తల్లిదండ్రులు కె.శ్రీను,కె.శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై అఖిలపక్ష సమావేశం

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై విజయవాడలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, రౌండ్ టేబుల్ సమావేశం ఇన్చార్జి బుద్ధా వెంకన్న, టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, సీపీఐ రామకృష్ణ, జనసేన నేత పోతిన మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేతల వ్యాఖ్యలు...

అచ్చెన్నాయుడు: నా ఎస్సీలు, నా బీసీలు అంటున్న జగన్ ఏంచేశారు? దళితులు, బీసీలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు? దాడులపై ఏ ఒక్క బీసీ మంత్రి అయినా స్పందించారా? రాష్ట్రాన్ని ఐదుగురు వ్యక్తులుకు ధారాదత్తం చేశారు.

బుద్ధా వెంకన్న: జగన్ ప్రభుత్వం బీసీలను చూసి ఓర్వలేకపోతోంది. ఇవాళ్టి కార్యక్రమంలో అచ్చెన్నాయుడికి గద బహూకరించాం. ఎందుకంటే... చంద్రబాబు చేస్తున్న పోరాటానికి హనుమంతుడిలా వెంట ఉండి సాయపడుతున్నాడు. ఉత్తరాంధ్ర నుంచి ఇటు చిత్తూరు వరకు వైసీపీ శ్రేణులను తరిమి తరిమి కొడతాడని ఆయనకు గద ఇచ్చాం.

కొల్లు రవీంద్ర: బీసీలను మోసగించేందుకే వైసీపీ సామాజిక బస్సు యాత్ర చేపడుతోంది. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బీసీలు బుద్ధి చెబుతారు.

సీపీఐ రామకృష్ణ: టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నా. అదే సమయంలో సీపీఐ-సీపీఎం కూడా అసెంబ్లీలో ఉండాలి. ప్రశ్నించే గొంతుకలు ఉన్నప్పుడే అధికార పక్షం సక్రమంగా నడుస్తుంది. వైసీపీని నడిపించే నలుగురు కీలక నేతలు జగన్ సామాజిక వర్గానికి చెందినవారే. రాష్ట్రంలో పేరుకు మాత్రమే సామాజిక న్యాయం ఉంది. రాష్ట్ర అదాయాన్ని కొల్లగొట్టిన వీళ్లు ఇప్పుడు సామాజిక సాధికార యాత్ర అంటున్నారు.

పోతిన మహేశ్: జగన్ మమ్మాటికీ బీసీ ద్రోహి. బీసీలపై వైసీపీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 10 శాతం రిజర్వేషన్లను జగన్ తీసేశారు.

వైకాపా మండల పార్టీ ముఖ్య సమావేశం

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం దలాయి పాలెం ఎమ్మెల్యే గెస్ట్ హాస్ నందు శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అధ్యక్షతన శనివారం ఉదయం 8 గంటలకు సామాజిక సాధికార బస్సు యాత్ర విషయమై మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ముఖ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం నకు ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ మరియు జడ్పిటిసి ఏపిసి రాజు హాజరు కానున్నారు.. కావున మండలం లో గల వైస్ ఎంపీపీ లు సర్పంచ్ లు ఎంపీటీసీలు మండల ముఖ్య నాయకులు నామినేటెడ్ మరియు పార్టీ పదవుల లో వున్న నాయకులు జెసిఎస్ కన్వీనరు సచివాలయ కన్వీనర్లు మండల యూత్ అధ్యక్షుడు గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు సోషల్ మీడియా సభ్యులు పార్టీ మహిళా నాయకురాలులు తప్పక హాజరు కావాలని రామారావు కోరారు.

నాగేంద్రుని సేవలో గౌరవ ఎమ్మెల్యే బాబురావు దంపతులు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో గల కొబ్బరి తోటలలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నాగుల చవితి పండుగ ను పురస్కరించుకుని ఎమ్మెల్యే బాబురావు కుటుంబ సభ్యులు నాగేంద్రుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . నాగేంద్రునికి ఇష్టమైన పూజా సామగ్రితో పూజలు నిర్వహించి, పుట్టలో పాలుపోసి , దూప దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ నాగేంద్రునికి నాగుల చవితి రోజున పూజలు నిర్వహించడం వలన అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.వివిధ గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో పుట్టలలో పాలుపోసి నాగేంద్ర స్వామి కు పూజలు నిర్వహించారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణం)

సంపూర్ణ కార్తీక మహాపురాణము
అయిదవరోజు పారాయణము.
నవమాధ్యాయము

యమదూతల ప్రశ్నలకు చిరునగవుమోము కలవారైన విష్ణుదూతలు ఇలా భాషింపసాగారు, 'ఓ యమదూతలారా! మేము విష్ణుదూతలము. మీ ప్రభువు మీకు విధించిన ధర్మాలేమిటి? పాపాత్ములెవరు? పుణ్యాత్ములెవరు? యమదండనకు అర్హులైన వారెవరు? అవన్నీ విపులీకరించి చెప్పండి?'

విష్ణుదూతల ప్రశ్నలకు యమదూతలిలా సమాధానమీయసాగారు. 'సూర్య, చంద్రాగ్ని వాయురాకాశ గౌసంధ్యయూ దశదిశా కాలాలూ, వీనిని మానవుల యొక్క పాప పుణ్యాలకు సాక్ష్యాలుగా విచారించి వారిని మేము శిక్షిస్తాము. ఓ విష్ణుదేవతలారా! శ్రద్ధగా వినండి - వేద మార్గాన్ని విడిచిన స్వేచ్ఛాచారులూ, సాధుజన బహిష్కృతులూ యమదండనార్హులు. బ్రాహ్మణుని, గురువుని, రోగిని పాదాలతో తాడిచేవాడు తల్లిదండ్రులతో కలహించేవాడూ, అసత్యవాది, జంతుహింసకుడూ, దానము చేసిన దానిని మరలా ఆశించేవాడూ, దాంబికుడూ, దయారహితుడు,పరభార్యా సంగముడూ, సొమ్ముల ను తీసుకొని పక్కాన్ని అవలంబించే వాళ్లనీ, చేసిన దానాన్ని బైట పెట్టుకునే వానినీ, మిత్రద్రోహినీ, కృతఘ్నులనీ, ఇతరుల పురుష సంతతిని చూసి ఏడ్చేవానినీ, కన్యాశుల్కాలతో జీవించేవానినీ, బావికూప తటాకాది నిర్మాణాటంకపరులనీ, తల్లిదండ్రుల శ్రాద్ధ కర్మలను విడిచినవానినీ, కేవలం భోజనం గురించీ ఆలోచించే వానినీ, ఇతరులు చేసిన దానాన్ని నిరోధించే వానినీ, నిత్యం స్నానసంధ్యాదులను విడిచిన వానినీ, బ్రాహ్మణాశ్వ గోహత్య ఇత్యాది పాపయుక్తులైన వారందరూ కూడా యమలోకంలో మాచేత దండించబడుతూంటారు. ఇక ఈ అజామిళుడంటారా? వీడు చేయని పాపమంటూ లేదు. బ్రాహ్మణ జన్మమెత్తి, దాసీ సంగమ లోలుడై చేయరాని పాపాలు చేసిన వీడు మీ విష్ణులోకానికెలా అర్హుడు!"

యమదూతల సమాధానాన్ని విని విష్ణుపార్షదులిలా చెప్పసాగారు.

'ఓ యమదూతలారా! ఉత్తమ లోకార్హతకు కావలసిన పుణ్యాల గురించి మేము చెప్పేది కూడా వినండి. ఏ కారణము వలన గాని దుస్సంగమాన్ని వదలి సత్సంగమములో కలిసేవాడు. నిత్యము దైవచింతనపరుడు. స్నాన సంధ్యా జపహోమతత్పరుడూ మీ యమలోక గమనానికి అర్హులు కారు.

ఓ యమదూతలారా! అసూయారహితులై, జపాగ్నిహోత్ర నిర్వాహకులై, సర్వ కర్మలనూ సగుణ బ్రహ్మార్పణము చేసే వారు జలాన్నగోదాతలు, వృషోత్సర్జన కర్తలూ యమలోకాన్ని పొందేందుకు అనర్హులు. విద్యాదాత (గురువులు), పరోపకార శీలురు, హరిపూజాప్రియులు, హరినామ జాపకులూ, వివాహ ఉపనయనాలను చేయించే వారూ అనాథ ప్రేత సంస్కారకర్తా- వీళ్లెవరూ మీ యమదండనలకు అర్హులు కారు. నిత్యమూ సాలగ్రామాన్ని అర్చించి, తత్తీర్థాన్ని పానము చేసే వాడూ తులసీకాష్ఠ మూలికలను ధరించేవాడూ - గృహాంగణాలలో తులసిని పెంచేవాడూ భాగవతాన్ని పఠించేవాడూ పూజించేవాడూ, వినేవాడూ - సూర్యుడు మేష తులా మకర సంక్రాంతులందుండగా ప్రాతఃస్నానమును ఆచరించే వాళ్లు వీళ్లెవరూ కూడా మీ యమలోకానికి అనర్హులు. తెలిసిగాని తెలియకగాని హరినామ సంకీర్తనమును చేసే వాళ్లు పాపవిముక్తులవుతారు. ఓ యమదూత లారా! ఇన్ని మాటలెందుకు? ఎవర్లైతే అవసాన కాలంలో ఒక్కసారైనా హరినామస్మరణ చేస్తున్నాడో వాడు విష్ణులోకానికే వస్తాడు.

ఈ విధముగా సాగుతున్న యమ, విష్ణుదూతల సంవాదాన్నంతటినీ వినిన అజామిళుడిలోని జీవుడు తన శారీరక కృతదాసీ సాంగత్యాది పాపాలను తలంచుకుని దుఃఖిస్తూన్న జీవుడు - స్వహాయయుడై అచ్చెరువందాడు. 'ఇదేమి ఆశ్చర్యం? ఆ నల్లవి కత్తులను ధరించిన యమదూతలు ఏమై పోయారు? నేనీ వైకుంఠములో ఎలా ఉండగలిగాను? పూర్వజన్మ పుణ్యము కాకపోతే నా జన్మాన్లై హరినామమెలా వచ్చింది? నాకీ వైకుంఠము ఎలా ప్రాప్తించింది?' అని తనలో తనే అనుకుంటూ హరిస్మరణమును చేయసాగాడు. కాబట్టి రాజా! కేవల హరినామస్మరణమే అంతటి ముక్తిప్రదమైనది. కాగా, హరి ప్రియంకరమైన కార్తీక వ్రతమును ఆచరిస్తే ఎంత పుణ్యం కలుగుతుందో ఊహించు అంటూ ఆపాదు వశిష్ఠుడు.

నవమాధ్యాస్సమాప్తః
దశమాధ్యాయము

జనక ఉవాచ: 'వశిష్ఠా!ఈ అజామిళుడు పూర్వజన్మలో ఎవరు? ఏ పాపం వలన ఇలా పుట్టాడు? విష్ణుదూతల మాటలకు యమదూతలు ఎందుకు ఊరుకున్నారు? వాళ్లు యమునికి ఏమని విన్నవించారు. అన్నీ సవిస్తరంగా చెప్పు.'

వశిష్ఠ ఉవాచ: నీవడిగిన ప్రశ్నలన్నింటికీ ఒక క్రమములో సమాధానాలు చెబుతాను విను. విష్ణుపాదపద్మల చేత తిరస్కృతులైన యమదూతలు తమ ప్రభువైన యముని చేరి ఇలా చెప్పసాగారు.

యమదూతల ఆరోపణము యముని ఉపదేశము:

'అయ్యా పాపాత్ముడునూ, దురాచారుడునూ, నిందిత కర్మాచరణపరుడూ అయిన అజామిళునిని యందలి జీవుని తెచ్చే సమయంలో విష్ణుదూతలు మమ్మల్ని అడ్డగించి, అతనిని మా నుంచి విడిపించి, తమతో వైకుంఠానికి తీసికొని వెళ్లారు. వాళ్లను ఎదిరించ లేక మేమిలా రిక్తహస్తులమై వచ్చాము' అని కింకరులు చెప్పినది విని, రవంత క్రోధోద్రిక్తుడైన సమవర్తి జ్ఞానదృష్టితో నమస్తాన్నీ అవలోకించినవాడై కింకరులారా! కిందిదపి పుణ్యవిహీనోపి ఆ అజామిళుడనే పాపి, అంత్యకాలాన హరి నామస్మరణమును చేయడము వలన సమస్త పాపాలను నశింప జేసుకుని విష్ణుప్రియుడై, విష్ణుదూతల చేత తీసుకొని పొబడ్డాడు. తెలిసి తాకినా - తెలియక తాకినా దహించవలెననుకోక లేకపోయినప్పటికీ సమస్త జాతులనూ అగ్ని దహించునో అదే విధముగా దుష్టాత్ములై, మహిమను తెలుసుకోలేక పోయినా ఆ శ్రీహరి యొక్క నామస్మరణమును చేసినంత మాత్రము చేతనే వారి సమస్త పాపాలు దహించబడి పోతాయి, ఇక, భక్తి భావముతో స్మరించిన వారు కేవలము కైవల్య పథగాములే అవుతారు' అంటూ సేవకులను ఎంతవరకూ చెప్పాలో అంతవరకూ మాత్రమే చెప్పి యముడు మరింత పూర్వాలోచన పరుడయ్యాడు.

అజామిళుని పూర్వజన్మ:

అజామిళుడు అతని పూర్వజన్మలో సౌరాష్ట్రదేశములో శివార్చకుడుగా వుండేవాడు. ఆ జన్మలో కూడా స్నానసంధ్యాచరణాది రహితుడూ, దైవేతరచిత్తుడూ, దైవద్రవ్యాపహరి అయి వుండేవాడు. బ్రాహ్మణుడయి వుండి కూడా అయుధపాణియై, దుష్టులతో స్నేహమును చేస్తూ తిరిగేవాడు. అర్చకుడయి వుండీ కూడా వివిధాభరణ భూషితుడై స్వేచ్ఛావిహారాలు చేసే వాడు. బహుభాషియై యవ్వనములో వుండేవాడు. ఆ కాలానికి అదే గ్రామంలో ఒక దరిద్ర బ్రాహ్మణుడుండేవాడు. అతడు దరిద్ర పీడితుడై, అన్నము కొరకై పట్టణములు, పల్లెలు తిరుగుతూ - యాయవార వృత్తిని అవలంబించి వున్నాడు. ఒకానొకసారి అతగాడు తనకు లభించిన యాయవార వస్త్రజాలన్నింటినీ మోసుకుని వచ్చి భార్యను పిలిచి 'చాలా ఆకలిగా వుంది. సత్వరమే వంట చేయి. ముందు కాసిని మంచినీళ్లియ్యి. అవి త్రాగి రవంత ఉపశాంతిని పొందుతాను' అన్నాడు. కాని, యౌవన మదాతిశయ వున్న ఆ ఇల్లాలు భర్త ఎన్నిసార్లు పిలిచినా పట్టించుకోకుండా తన జారుని గురించే తలపిస్తూ వుండిపోయింది. అందుకు కోపించిన భర్త, చేతికందిన కర్రతో ఆమెను కొట్టాడు. తన కామపుటాలోచనలకు అంతరాయమును కలిగించాడనే కోపంతో తన ముష్టితో ఘాతించింది. అదలీ-బదలీ వున్న ఆ బాపడు అందుకై పతితాపంతో ఆమెనూ, గృహాన్నీ వదిలిపెట్టి గ్రామాంతరము వెళ్లి, భిక్షాటనతో బతకసాగాడు.

మగడు ఇల్లు వదలి వెళ్లిపోవడంతో మరింత తెగించిన ఆ జారిణి మగడు తెచ్చినవన్నీ సుష్ఠుగా మేసి, మగడిచ్చినవన్నీ అలంకరించుకుని, మగడు తెచ్చిన మంచి చీరను కట్టుకుని, తాంబూల చర్వణము చేస్తూ ఒకానొక రజకుని ఇంటికి వెళ్లి ఆ రాత్రి తనతో సంభోగించ వలసిందిగా కోరినది. కాని, నీతిమంతుడైన ఆ రజకుడు, ఆమె కోరిన తప్పుడు పనికి అంగీకరించకపోవడంతో - వారిద్దరికి వాగ్వివాదం జరిగింది. అంతటితో వాంచితార్థం నెరవేరని ఆ బ్రాహ్మణ జారిణి పీధినపడి రసికులను వెతుక్కుంటూ పోతూ ఇతః పూర్వం చెప్పబడిన ఈశ్వరాలయార్చకుని చూసి సురత క్రీడలకు ఆహ్వానించింది. బ్రాహ్మణుడైన వీడు ఆమె పర స్త్రీ అని కూడా ఆలోచించకుండా అంగీకరించి ఆ రాత్రంతా ఆమెతో సుఖించాడు. అయినప్పటికీ ఆ జారిణి సద్వంశ సంజాత అయిన కారణంగా కామము చల్లారగానే తన దోషాన్ని తెలుసు కున్నదై, భర్తను వెతుక్కుంటూ వెళ్లి బ్రతిమాలి తెచ్చుకుని అది మొదలుగా అతని మాటలకు తుచ. తప్పకుండా బ్రతుకసాగింది.

ఇటువంటి పాపాలవలన మరణానంతరం ఆ శివార్చకుడు రౌరవాది మహానరకాలు అనుభవించి, అనుభవించి సత్యస్మృతి కొడుకైన అజామిళుడుగా జన్మించి కార్తీక పౌర్ణమినాటి శివసందర్శనం అంత్యకాల హరిస్మరణల పుణ్యం వలన మోక్షాన్ని పొందాడు.

ఆనాటి శివార్చకుని జన్మలో ఇతనితో జారత్వం నెరపిన బ్రాహ్మణ జారిణి కూడా కొంతకాలానికి మరణించింది. నరకానుభవమును పొంది- కన్యాకుబ్జములోని ఛండాల గృహములో బాలికగా జన్మించింది. కాని ఆ -పిల్ల తండ్రి గుడాన పుట్టడం వలన వాల్లా పిల్లను అడవిలో వదలివేశారు. ఆ వనాంతర్భాగమైన ఒక బ్రాహ్మణుడు బాలిక అరణ్యరోదన విని, జాలిపడి తనతో తీసికొని వెళ్లి, తన ఇంటి దాసికి పెంపకానికి ఇచ్చాడు. ఆ దాసీదాని దగ్గర పెరిగిన ఈ పిల్లనే అనంతర కాలంలో అజామిళుడు దగ్గరకు తీసుకున్నాడు. మహారాజా! నువ్వడిగిన అజామిళుడి పూర్వగాథ ఇది. సమస్తమైన పాపములకూ హరినామ స్మరణ కన్నా మించిన ప్రాయశ్చిత్తము మరొకటి లేదు. అది సాధ్యము కానప్పుడే ఇతరేతర ధర్మశాస్త్రాది ప్రోక్త ప్రాయశ్చిత్త కర్మలను ఆచరించాల్సి వుంటుంది.

జనక నరసాలా! ఎవరు జిహ్వ హరిని కీర్తించదో, ఎవరి మనసు హరి చరణాలను ఆశ్రయించదో, ఎవరి చెవులు, శ్రీహరి సంకీర్తనలను అలకించవో వాళ్ల పాపాలు ఏ విధముగానూ కూడా నశించే అవకాశము లేదు. ఎవర్లైతే ఇతర చింతలన్నిటినీ విడిచి పెట్టి విష్ణువునే ధ్యానిస్తూ వుంటారో వారు తప్పనిసరిగా కైవల్యాన్ని పొందుతారనడంలో ఏమీ సందేహము లేదు! మోక్షానక్కలను మురహరి స్మరణ ఏ విధంగా సూక్ష్మమార్గమో అదే విధముగా కార్తీక ధర్మాచరణమనే సూక్ష్మమార్గము కూడా మహోన్నత పుణ్య ప్రదాయినియై పాతకాలను పారదోలుతుంది. పాపాలను నశింపచేసే శక్తి ఈ కార్తీక వ్రతాచరణకు మాత్రమే వుండడము వలన, ఎవర్లైతే ఈ దివ్యవ్రతాన్ని ఆచరించరో, వాళ్లు నరక ప్రాప్తులవుతారని తెలుసుకో. పాపనాశనియైన ఈ కార్తీక మహాత్మ్యాన్ని శ్రద్ధాభక్తులతో వినినప్పటికీ కూడా వారు మోక్షార్హులే లవుతున్నారు. ఆసక్తులైన వారికి -పాచన హృదయంతో ఈ మహాత్మ్యాన్ని వినిపించేవాడు వైకుంఠగతుడై విష్ణువుతో కలిసి సుఖించుతాడు.

ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే
నవమ, దశమ అధ్యాయ సమాప్తః
(తొమ్మిది, పది అధ్యాయములు)
అయిదవరోజు పారాయణము సమాప్తము

ఆంధ్రప్రదేశ్‌లో
కమల వికాసం ఎప్పుడో .....!? అవసరం
(రాజకీయ పార్టీల చరిత్ర)
సెల్:8522825622
మీకు సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

డా. హెడ్గెవార్ పిహెచ్‌డీ చదువుకున్న తరువాత వైద్యుడుగా మనుషులకు వచ్చే రోగాలకు వైద్యం చేయకుండా మనుషుల్లోను, మనజాతిలోను, మనదేశంలోను ఉన్న జాడ్యాలను పోగొట్టడానికి సంఘ కార్యపద్ధతిని ప్రారంభించి, తాను ఆచరించి మన దేశానికి, మనకి మార్గనిర్దేశనం చేశారు. వివాహం చేసుకోకుండా, ఆజన్మాంతం బ్రహ్మచర్యదీక్షతో కొన్ని కోట్ల మందికి ఆదర్శంగా నిలిచారు.

నాటి నుండి నేటి వరకు కొన్ని లక్షల మంది తమ జీవితాలను భరతమాత సేవకు అంకితం చేస్తూ వివాహాలు, ఉద్యోగాలు, విలాసవంత జీవితాలను త్యజించి ఋషుల్లా సంఘ కార్యాన్ని తపస్సులా చేయబట్టే మనదేశం ఉరోజ సగర్వంగా నిలబడింది అనే విషయం మనలో ఎంతమందికి తెలుసు?

ఉన్నత ఆశయాలతో, ఉత్తమ విలువలతో జీవనంసాగించే వ్యక్తులు చేసే ఏ పనైనా ఉత్తమ ఫలితాలనే ఇస్తుంది. అంతేకానీ స్వార్థంతో, చెడు వ్యసనాలతో మానవాళిపట్ల, జాతి పట్ల, ధర్మం పట్ల ఏమాత్రం గౌరవం గానీ, త్యాగ బుద్ధి కానీ లేని వ్యక్తులవలన ఏ విధమైన మంచి ఫలితాలు వస్తాయి? వ్యక్తులలో, వ్యవస్థలలో మార్పుకోసమే ఆర్.ఎస్.ఎస్. అహరహము పనిచేస్తోంది. వ్యక్తి నిర్మాణము ద్వారా వ్యవస్థలలో మార్పుతెచ్చి, దేశపరమ వైభవానికి, జాతి రక్షణ కోసం పనిచేస్తోంది.

వంద సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్న ఆర్.ఎస్.ఎస్. ప్రపంచంలోనే అత్యధిక స్వయం సేవకులు ఉన్న ఏకైక స్వచ్ఛంద సంస్థ. ఇటువంటి సంస్థ శిక్షణలో తయారైన వ్యక్తులచే ప్రారంభించబడి, నడుపబడుతున్న రాజకీయ పార్టీగా భారతీయ జనతాపార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది.

దేశభక్తి, క్రమశిక్షణ, విలువలు గురించి కానీ, భారతదేశ ప్రాచీన చరిత్ర, వైభవం గురించి కానీ, సంస్కృతి సాంప్రదాయాల గురించి కానీ ఎవరితోనైనా మాట్లాడితే వారు వేసే మొదటి ప్రశ్న మీరు ఆర్.ఎస్.ఎస్. సభ్యులా, బి.జె.పి. కార్యకర్తా అని అడుగుతారు. అంటే! దాని అర్థం ప్రజల్లో ఆ సంస్థలపట్ల ఉన్న విలువ అటువంటిది.

అటువంటి విలువలు ఉన్న పార్టీ కాబట్టే భారతీయ జనతాపార్టీ మొదటి నుండి అధికారంకోసం కాక దేశం కోసం, ధర్మం కోసం, జాతి రక్షణ కోసం, దేశ సమగ్రత కోసం, మన భారత దేశం విశ్వ గురువుగా ఎదగడం కోసం, వసుధైక కుటుంబకం కోసం నిరంతరంగా పనిచేస్తోంది.

వాస్తవాలు సామాన్య ఓటర్లకు తెలియకపోవడం వల్లే నోటుకు, బిర్యానీ పాకెట్‌కు, తుచ్ఛమైన ఫ్రీ పథకాలకు ఓట్లు వేసి, అంతర్జాతీయ కుట్ర దారులతో చేతులు కలిపిన పార్టీలకు, కుటుంబ పార్టీలకు, దేశాన్ని, సంచదను పంచుకుతినే పార్టీలకు, లౌకికవాదం పేరుతో మైనార్టీలను బుజ్జగిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే మరియు అక్రమ చొరబాటుదారులను ప్రోత్సహించే పార్టీలకు ఓట్లువేసి గెలిపించి మన ఖర్మ ఇంతే అనుకుంటున్నారు.

కాబట్టి క్లుప్తంగా భారతీయ జనతాపార్టీ చరిత్ర గురించి తెలుసుకుందాము.

పార్టీ చరిత్ర : భారతీయ జనతా పార్టీకి మాతృపార్టీ అయిన భారతీయ జనసంఘ్ పార్టీ 1951 అక్టోబర్ 21న ఢిల్లీలో డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ చేత ప్రారంభించబడింది. ఆయనే వ్యవస్థాపక అధ్యక్షులు. పార్టీ పెట్టిన కొన్ని నెలలకే 1952 సం.లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో జనసంఘ్ 3 పార్లమెంట్ స్థానాలలో గెలుపొందింది. అందులో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఒకరు.

జనసంఘ్ పార్టీ యొక్క మూల సిద్ధాంతం హిందూజాతీయవాదం, ఏకాత్మతా మానవతావాదం, జాతీయ సంప్రదాయవాదం, ఆర్థిక జాతీయవాదం.

హిందుత్వ, హిందూ జాతీయవాదం అనేవి భారతీయ సనాతన ధర్మం నుండి పరంపరగా వచ్చే సిద్ధాంతాలే. వీటినే జనసంఘ్ పార్టీ భావజాలంగా స్వీకరించింది. 'జాతీయ సంప్రదాయవాదం' మన జాతి సంస్కృతీసాంప్రదాయాలను మన జాతీయ విధానంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతో వీటిని స్వీకరించడం జరిగింది.

భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అయిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ పార్టీకి ఒక సిద్ధాంత ప్రాతిపదిక ఉండాలనే ఉద్దేశ్యంతో 1965వ సం. జనవరిలో ఏకాత్మ మానవతావాదం (సమగ్ర మానవతావాదం) అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

ప్రధానమంత్రిగా జవహర్‌లాల్ నెహ్రూ తీసుకునే సోషలిస్ట్ విధానాలను జనసంఘ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. అలాగే ఒకేదేశం, ఒకే చట్టం, ఒకే జెండా, ఒకే ప్రధాని నినాదంతో ఒకే దేశంలో ముస్లిమ్‌లకు, హిందువులకు ఒకే విధమైన చట్టం (యూనిఫామ్ సివిల్‌కోడ్, కామన్ సివిల్‌కోడ్) ఉండాలని, భారత దేశంలో అంతర్భాగమైన కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370

ఉండకూడదని తీవ్రంగా వ్యతిరేకించింది. సెక్యులర్ ముసుగులో ముస్లిమ్, క్రిస్టియన్‌ను బుజ్జగిస్తూ మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా తీసుకునే నిర్ణయాలను తీవ్రంగా పరిగణించింది.

కాశ్మీర్‌కు ప్రత్యేక జెండా, ప్రధానమంత్రి ఉండడాన్ని మరియు కాశ్మీర్‌కు వెళ్ళడానికి ఉన్న ఆంక్షలను నిరశిస్తూ పార్లమెంటు సభ్యుడు జనసంఘ్ పార్టీ అధ్యక్షుడు అయిన డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్‌లో నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించుకొని 1953 మే 11వ తేదీన కాశ్మీర్ వెళ్ళగానే ప్రభుత్వం ఆయనను అరెస్ట్ చేసింది. ఆయన పోలీస్ కస్టడీలో ఉండగానే జూన్ 23, 1953వ సం.లో ప్రాణాలు వదిలారు. ఈవిధంగా జనసంఘ్ పార్టీ అధ్యక్షుడు ఆర్టికల్ 370, కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తికి వ్యతిరేకంగా పోరాడుతూ, స్వతంత్రదేశంలో మన భారతీయుల పరిపాలనలోనే పోలీసుల కస్టడీలో అనుమానాస్పదంగా మరణించారు. దీనిపై ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నోరు మెదపలేదు. ఏ విధమైన విచారణా చేయలేదు. ఈ సంఘటన ఎంతో విచారకరం.

ఈ విధంగా దేశం, భారతీయ జనసంఘ్ పార్టీ ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది, డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ మరణంతో జనసంఘ్ పార్టీ పని అయిపోయిందని అందరూ భావించారు. **(మిగతా రేపటి సంచికలో)**

ప్రేమించుకుని 5 నెలల క్రితం పెళ్లి

వద్దన్నా బయటకెళ్లిన భర్తపై కోపంతో భార్య ఆత్మహత్య

భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు సహజమే.. అయితే ప్రస్తుత కాలంలో చిన్న చిన్న గొడవలకే భార్య భర్తలు విడిపోవడం చూస్తున్నాం. మరికొంతమంది అయితే ఏకంగా బలమన్మరణాలకు పాల్పుడుతున్నారు. అటువంటి ఘటనే గుంటూరు నగరంలో చోటు చేసుకుంది. ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. కలకాలం కలిసి ఉండాలని ప్రమాణం చేసుకున్నారు. కానీ బయటకు వెళ్ల వద్దని చెప్పినా భర్త వెళ్లాడని ఏకంగా ఓ ఇల్లాలు ఆత్మహత్యకు పాల్పడింది.

అతని పేరు నాగూర్ భాషా.. ఆమె పేరు జోత్స్న.. వీరిద్దరూ కల్యాణ నగర్ లో నివసిస్తున్నారు. ఇద్దరూ కూడా ఈవెంట్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ చేస్తుంటారు. వృత్తిలో భాగంగా ఏర్పడిన పరిచయం ఇద్దరి మధ్య ప్రేమగా మారింది. ఇరు కుటుంబాలు కూడా ఒప్పుకోవడంతో ఐదు నెలల క్రితం ఇద్దరూ వివాహం చేసుకున్నారు. ఇద్దరూ అన్యోన్యంగా జీవిస్తున్నారు. అయితే ఒక చిన్న ఘటన ఇద్దరి జీవితాల్లోనూ తీరని శోకాన్ని మిగిల్చింది.

బుధవారం ఇంటిలో నుండి బయటకు వెళ్లివస్తానని భాషా భార్య జోత్స్నకు చెప్పాడు. అయితే జోత్స్న ఈ రోజు ఇంటిలో నుండి బయటకు వెళ్లవద్దని చెప్పింది. అయితే భాషా తనకు పనుందని బయటకు వెళ్లి వస్తానని పట్టుబట్టాడు. భార్య వద్దంటున్నప్పటికీ వినకుండా బయటకు వెళ్లాడు. దీంతో జోత్స్న తీవ్ర మనస్తాపానికి గురైంది.

బయటకు వెళ్లిన నాగూర్ భాషా సాయంత్రం వరకూ ఇంటికి రాలేదు. ఈ క్రమంలోనే జోత్స్న తల్లి ఫోన్ చేసింది. అయితే జోత్స్న ఫోన్ తీయలేదు. అనుమానం వచ్చిన ఆమె వెంటనే అల్లుడికి ఫోన్ చేసి చెప్పింది. దీంతో నాగూర్ భాషా ఉరుకులు, పరుగులతో ఇంటికి వచ్చాడు. తలుపు కొట్టిన తలుపు తీయలేదు. దీంతో అనుమానం వచ్చి స్థానికులతో కలిసి తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్ళాడు.

అప్పటికే జోత్స్న ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు చెప్పారు. చిన్న విషయానికే జోత్స్న ఆత్మహత్య చేసుకోవడాన్ని అటు భర్త నాగూర్ భాషా, ఇటు జోత్స్న తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు.

వైద్యుల దాతృత్వం.. మూడేళ్ల చిన్నారికి 5 గంటలపాటు శ్రమించి అరుదైన శస్త్ర చికిత్స!



విజయవాడ: కృష్ణా జిల్లా కైకాల దుర్గా ప్రకాష్ దంపతులకు మూడేళ్ల క్రితం కొడుకు పుట్టాడు. దీంతో ఆ కుటుంబంలో సంతోషం వెల్లివెసినింది. అతనికి అభిషిక్త్ పేరు పెట్టారు. అయితే ఆరు నెలల కాలానికే కొడుకు తల విపరీతంగా పెరగటం ప్రారంభం అయింది. మొదట సాధారణ జబ్బుగానే భావించిన ప్రకాష్ స్థానికంగా ఉండే వైద్యులకు చూపించారు. అయితే తల పెరగడంతో పాటు ఇతర సమస్యలున్నట్లు గుర్తించారు. దీంతో విజయవాడ పరిసర ప్రాంతాల్లో అతనికి వైద్యం చేయలేని స్థానికంగా ఉండే వైద్యులు చెప్పారు. దీంతో కొడుకును బ్రతికించుకునేందుకు దుర్గా ప్రకాష్ అనేక ప్రయత్నాలు చేశారు. 40 నుండి 60 సెంటీ మీటర్లు ఉండాల్సిన తల 90 సెంటీ మీటర్లకు పెరిగిపోయింది. దీంతో పాటు గుండెలో కుడి పక్క భాగం పూర్తిగా ఏర్పడలేదు. గుండెలో 10 నుండి 20 వరకూ ఉండాల్సిన ఒత్తిడి శాతం కూడా 138కి పెరిగిపోయింది. కొడుకులో వస్తున్న మార్పులు చూసి ఆ తండ్రి తట్టుకోలేకపోయాడు. అతన్ని బ్రతికించుకునేందుకు దేశంలోని అన్ని ఆసుపత్రుల చుట్టూ తిరగడం మొదలు పెట్టాడు.

మొదట స్విమ్స్ తిరుపతి హాస్పిటల్ కు తీసుకెళ్లారు. అక్కడ చిన్నారికి ఎకోస్ మెంగర్ సిండ్రోమ్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. ఈ సిండ్రోమ్ ఉన్న వాళ్లకి తల పెరగటం, నీరు చేరడంతో పాటు ఎదుగుదల లోపిస్తుంది. అయితే ఆపరేషన్ చేయడానికి వైద్యులు ముందుకు రాలేదు. మెదడులో ఉన్న లోపంతో పాటు గుండెలో కూడా అనేక సమస్యలు ఉన్నాయి. ఆపరేషన్ చేసిన బేబుల్ మీదే యాభై శాతం మరణించే అవకాశం ఉందని చెప్పారు. స్విమ్స్ నుండి హైదరాబాద్ లోని కిమ్స్, నిమ్స్ ఆసుపత్రుల్లో చూపించారు. అక్కడ వైద్యులు చికిత్స చేయలేదు. మరోవైపు దుర్గా ప్రకాష్ ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. లక్షల్లో ఖర్చు అయ్యే వైద్యం చేయించడం తన వల్ల కాదని.

అయితే ఢిల్లీలోని ఎయిమ్స్ కు తీసుకెళ్లారు. తక్కువకే వైద్యం అయిపోతుందన్న భావనతో ఢిల్లీ వరకూ వెళ్లారు. అక్కడ కూడా శస్త్ర చికిత్స చేసేందుకు నిరాకరించారు. ఇక కొడుకు మీద ఆశలు వదిలేసుకున్నారు. ఈ క్రమంలోనే గుంటూరులోని రాఫూస్ ఆసుపత్రి గురించి దుర్గా ప్రకాష్ కి తెలిసింది. అయితే ఆపరేషన్ కు అవసరమయ్యే డబ్బులు కూడా తన వద్ద లేవు. ఈ విషయం తెలుసున్న స్నేహితులు రాఫూస్ ఆసుపత్రి వైద్యుడు పాటిబండ్ల మోహన్ రావు కు అభిషిక్త్ గుర్తించి చెప్పారు. దీంతో మోహన్ రావు ఈ కేసును ఛాలెంజింగ్ తీసుకున్నారు. అతనికి మెదడులో మూడో గడిని ఓపెన్ చేసి స్టంట్ వేయడం ద్వారా బ్రతికించవచ్చని నిర్ధారించారు. ఇందుకు ఐదు లక్షల వరకూ ఖర్చు అవుతుందని చెప్పారు. దుర్గా ప్రకాష్ కు అంత ఖర్చు పెట్టే స్తోమత లేదు. అదే విషయాన్ని మోహన్ రావుకు తెలిపారు. చిన్నారికి శస్త్ర చికిత్స చేయడం ఛాలెంజింగ్ తీసుకున్న వైద్యుడు ఉచితంగానే ఆపరేషన్ చేసేందుకు ముందుకు వచ్చారు.

దాదాపు ఐదు గంటల పాటు శ్రమించి అభిషిక్త్ కు శస్త్ర చికిత్స చేసి మెదడులో స్టంట్ వేశారు. ప్రస్తుతం చిన్నారి కోలుకుంటున్నాడు. లక్షల రూపాయల ఖర్చుయ్యే ఆపరేషన్ ఉచితంగా చేసిన వైద్యుడికి చిన్నారి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. చిన్నారి పూర్తిగా కోలుకునే వరకూ ఆసుపత్రిలోనే ఉంచి చికిత్స అందించనున్నట్లు వైద్యుడు మోహన్ రావు తెలిపారు.

సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈనెల 18వ తేదీ నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని లివిశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ మీడియా సమావేసములో శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఎంపీ కాలనీ ఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ప్రాంగణ సభ ఏర్పాట్లను పలువురు పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి ఏర్పాట్లను ఎంవివి సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇచ్చి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వడంతో పాటు నామినేటెడ్ పదవుల్లో, పనుల్లో ఆయా వర్గాలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కువ మేలు జరిగిందన్నారు. దీనిని ప్రజలందరికీ వివరించడానికే సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక సాధికారిక లిబస్సుయాత్రలో 50వేల మందికి పైగా బహిరంగ సభలో పాల్గొంటారని,18వ తేదీన12.30 కు తొలుతగా ఆరిలోవ చివరి బస్ స్టాప్ వద్ద ఉన్న క్రిస్టియన్ మైనారిటీ ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం అనంతరం ఒంటిగంటకు మధ్యాహ్న భోజనము, అనంతరం మధ్యాహ్నం 1.45 నిమిషములకు ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ వైఎస్ఆర్ విగ్రహం నుండి బస్సు యాత్ర ప్రారంభం అవునని, మధ్యాహ్నం 2గంటల 30 నిమిషములకు తోట గురువు జడ్పీహెచ్ ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు పనులు పలువురు ముఖ్యమైన నాయకులు సారథ్యంలో పర్యవేక్షించబడునని, 2 గంటల 55 నిమిషములకు పెదగదిలి జంక్షన్ నుండి బస్సు యాత్ర ప్రారంభం అవునని అదేవిధంగా 3.15 నిమిషములకు ఏఎన్ రాజా కాలేజ్ గ్రౌండ్ లో సామాజిక సాధికార బస్సుయాత్ర పై భారీ బహిరంగ సభ ప్రారంభం అవునని తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు సిదిరి అప్పలరాజు, మెరుగు నాగార్జున, మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎంఎల్‌సిలు సిహెచ్ వంశీకృష్ణ యాదవ్, పి రవీంద్రబాబు, వరుదు కళ్యాణి హాజరు కానున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో మత్స్యకార కార్పొరేషన్ వైస్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు,మువ్వల నురేష్, పళ్ళ దుర్గారావు, పీతల గోవింద్,నగర యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివ గణేష్, విద్యార్థి విభాగము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర్ల నాగేంద్ర, ద్వారకా ఏసిపి కె వి ఎస్ ఎస్ మూర్తి, సిఐలు సోమశేఖర్, జి సంబవరావు పార్టీ శ్రేణులు మహిళలు సిబ్బంది ఉన్నారు.

అమ్మవారి పండుగ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): భూలోకమాంబ పంచరాత్రుల ఉత్సవాలలో చివరి రోజైన శుక్రవారంనాడు సుమారు 2లక్షల మంది జనాభా హాజరవుతారనే నేపథ్యంలో పరవాడ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో 150మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ ఎస్ కె గఫూర్ తెలిపారు.వీరిలో ముగ్గురు సిఐ లు, 15మంది ఎస్సైలు,40మంది ఎఎస్సైలు ,మిగతా 92మంది హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుల్లు,హెంగార్డులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసు స్టేషన్ లో బందోబస్తుకి హాజరైన పలువురు సిబ్బందికి డీఎస్పీ సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్ కె గఫూర్,పట్టణ ఎస్సై కె.సాపినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం (తేది. 18.11.2023) ఉదయం 10.30 గంటలకు జెడ్పీ చైర్ పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగనున్నదని జెడ్పీ సీఈవో ఎం.పోలి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రోజు ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, విశాఖపట్నం సమావేశ మందిరం నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సి.ఈ.ఓ. ఆ ప్రకటనలో కోరారు.

1 నుండి 7 వరకు స్థాయి సంఘ సమావేశాలు:

శనివారం ఉదయం 9 గం.లకు స్థాయి సంఘముల సమావేశాలు ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 9 గం.లకు 2, 5 వ స్థాయి, 9.30 గం.లకు 3, 4 వ స్థాయి, ఉదయం 10 గం.లకు 1, 6, 7 వ స్థాయి సంఘముల సమావేశములు నిర్వహించడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. అనంతరం ఉదయం 10.30 గం.లకు జిల్లా ప్రజా పరిషత్ , విశాఖపట్నం యొక్క సర్వసభ్య సమావేశం నిర్వహించ బడునని తెలిపారు.

నేడు గాజువాక మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం గాజువాక మండలంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి గాజువాక మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జోన్ 6 జీవీఎంసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు . ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈరోజు ఉదయం 10 గంటల నుండి గాజువాక జీవీఎంసీ కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా లు , జీవీఎంసీ అధికారులు , మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని గాజువాక లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలియజేసి , పరిష్కరించుకోవాలని కోరారు.

వరల్డ్ కప్ ఫైనల్‌కు ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ

అహ్మదాబాద్‌లోని మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగే భారత్ ఆస్ట్రేలియా మధ్య జరిగే మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చారిత్రాత్మకమైన ఈ మ్యాచ్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే, ప్రపంచ విజేత టైటిల్ కోసం జరిగే ఈ పోరును వీక్షించేందుకు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్నారట. ఈ మ్యాచ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెబుతున్నారు. మోదీతో పాటూ క్రికెట్ దిగ్గజాలు ఎమ్ఎస్ ధోని, కపిల్ దేవ్ కూడా ఈ మ్యాచ్‌కు హాజరవుతారని తెలుస్తోంది.

ఎస్ఐ నోటిఫికేషన్ ప్రక్రియపై స్టే విధించిన ఏపీ హైకోర్టు



పోలీస్ విభాగంలో సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్ఐ) నోటిఫికేషన్ ప్రకియ నిలుపుదల చేస్తూ ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. నియామకాల్లో అన్యాయం జరిగిందని పలువురు ఎస్సై ఉద్యోగ అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. బాధితుల తరపున ప్రముఖ న్యాయవాది, జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రావణ్ ఏపీ హైకోర్టులో వాదనలు వినిపించారు.

ఎత్తు అంశంలో తమకు అన్యాయం జరిగిందని ఓ పిటిషనర్ కోర్టుకు విన్నవించాడు. ఎత్తు అంశంలో గతంలో అర్హులైన వారిని ఇప్పుడు అనర్హులుగా ప్రకటించారని వివరించాడు. ఎస్ఐ నియామక ప్రక్రియను నిలుపుదల చేయాలని కోర్టును కోరాడు.

ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ధర్మాసనం... గతంలో అర్హులైన వారు ప్రస్తుతం అనర్హులు ఎలా అవుతారని నియామక బోర్డును ప్రశ్నించింది. అనంతరం పిటిషనర్ వాదనతో ఏకీభవిస్తూ ఎస్ఐ నోటిఫికేషన్ పై స్టే విధించింది.

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేస్తున్నపట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు.. 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత దంపతులు.

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

కుటుంబ సభ్యుల మధ్య నాగుల చవితిని జరుపుకున్న ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్)

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నాగులచవితిని పురస్కరించుకొని పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల సొంత పొలాల నందు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి, పుట్టలో పాలు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం వి ఆర్ మాట్లాడుతూ,ముందుగా ప్రతీ ఒక్కరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ చవితి రోజున పుట్టలో పాలు పోయడమనేది అనాదిగా వస్తున్న సాంప్రదాయం అన్నారు..ఈ కార్యక్రమానికి చిన్న,పెద్ద,ఆడ, మగ అనే భేదం లేకుండా అందరూ కుటుంబ సమేతంగా చేసుకునే పండగ అని అన్నారు.నాగుపాము పుట్టకు పూజ చేస్తే కొన్ని దోషాలు తొలగి పోతాయని శాస్త్రాలు చెబుతున్నాయ న్నారు.ఈ మేరకు అందరితో ఎం వి ఆర్ చిమ్మిడి,కొన్ని రకాల ఫలాలు ను ప్రసాదంగా తీసుకొని,ఆయన చేతుల మీదుగా అందరికీ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

నవంబర్ 27 వ తేదీ నుండి కుల గణన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభించే కుల గణనకు సంబంధించి అభిప్రాయాలను తెలుసుకునేందు కు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో టీసీ, ఎస్సీ, ఎస్ టి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రారంభోపన్యాసమిస్తూ జిల్లాలోని వివిధ వర్గాలకు చెందిన నాయకులు, ప్రముఖుల నుండి అభిప్రాయా లను తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఈనెల 27వ తేదీ నుండి ఇంటి సర్వే నిర్వహిస్తారని చెప్పారు. అంతకు ముందుగా వివిధ కులాలు సామాజిక వర్గాల నాయకులు ప్రముఖుల సలహాలు సూచనలు అభ్యంతరాలను విశాఖపట్నంలో జరిగే రీజనల్ కమిటీ సమావేశానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ

కులాలకు సంబంధించి ప్రస్తుత సామాజిక విద్యా ఆర్థిక పురోభివృద్ధి గురించి వాస్తవ పరిస్థితులను తెలియజేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సంఘాల నాయకుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు.17- 18 తేదీలలో ఎంపిక చేసిన జిల్లా, డివిజనల్ అధికారులకు శిక్షణ తరగతులు జరుగుతాయని, 20-22 తేదీలలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి మాట్లాడుతూ కుల గణనలో ఎదురయ్యే సమస్యలు, వాటిని ఏ విధంగా నమోదు చేయాలనే విషయం తెలియజేశారు. చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ వెనుకబడిన వర్గాలలో ఉన్న నిరుపేదలు అన్ని రంగాలలో అభివృద్ధిచెందెందుకు వీలుగా కొత్తగా కుల గణనను చేయాలని సంకల్పించారని తెలిపారు. దీనిపై రాష్ట్ర అసెంబ్లీలో నాలుగు గంటలు చర్చ జరిగిందని చెప్పారు. వెనుకబడిన వర్గాల్లోనే కొంతమంది సామాజికంగా ఆర్థికంగా చిన్న చూపు చూడబడుతున్నారని చెప్పారు. ఆచారాలు సాంప్రదాయాలపై చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, టీసీ సంక్షేమ అధికారి కే.రాజేశ్వరి సిపిఓ జి.రామారావు జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీష రాణి ద్వారాపిడి ఈ.సందీప్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఏటిడబ్ల్యుఓ నాగ శిరిష, జడ్పీ వైస్ చైర్ పర్సన్ బి వరాహ సత్యవతి, గవర యాత నగర నాగవంశం కార్పొరేషన్ల చైర్మన్లు బొడ్డేడ ప్రసాదు వి. అప్పలకొండమ్మ పిల్లి సుజాత బొడ్డు అప్పలకొండమ్మ, కొప్పుల వెలమ పెరికల జంగం కార్పొరేషన్ డైరెక్టర్లు గొర్లె అప్పలనాయుడు జగడీప్ ఏ సోమేశ్వరరావు డీపీఎంసీ నెంబర్లు ఎం. అప్పలరాజు మధు అప్పారావు వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ఉందాం

విజయనగరం: అన్నదాతకు అండగా నిలవాలని, పంట నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి నిర్ణయించింది. చైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లాలోని వర్షాభావ పరిస్థితులు, రబీకి నీటి సరఫరా, చెరకు మద్దతు ధర, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై. జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, బొబ్బిలి ఎంఎల్‌ఎ శంబంగి వెంకట చినప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

జిల్లాకు కరువు నిబంధనలు వర్తింపు

జిల్లాలో ఈ ఏడాది సుమారు 2,32,586 ఎకరాల్లో ఉబాలు జరిగాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి విటి రామారావు చెప్పారు. అయితే వర్షపాతం లోటు కారణంగా ఇప్పటికే సుమారు 9,221 ఎకరాల్లో పంట ఎండిపోయిందని, మరో 24,332 ఎకరాల్లో ఎండిపోయేందుకు సిద్ధంగా ఉండని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కరువు నిబంధనలను వివరించారు. వర్షపాతం లోటు 19 శాతం కంటే తక్కువ నమోదైనప్పుడే కరువు పరిస్థితి వర్తిస్తుందని తెలిపారు. సెప్టెంబరు 30 నాటికి జిల్లాలో 9 శాతం లోటు మాత్రమే నమోదయ్యిందని, తేమ శాతం, ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నా. జిల్లాలోని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించేందుకు అవకాశాలు లేవని చెప్పారు. అయినప్పటికీ కొద్ది రోజుల్లో జిల్లాలో కేంద్ర బృందం పర్యటిస్తుందని, ఏమైనా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని చెప్పారు. సలహా మండలి ఛైర్మన్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ, పందిన చోట అత్యధిక దిగుబడి వస్తుందని, మరికొన్ని చోట్ల పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పంట నష్టపోయిన రైతుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని కోరారు. వారికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా నిబంధనలను సడలించాలని, ఈ మేరకు మండలి తీర్మానం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, పంట దెబ్బతిన్న ప్రాంత రైతుల ప్రయోజనాలకు విఘాతం కల్గకుండా పంటకోత సమూనాలను నిర్వహిస్తామని, రైతులకు బీమా పరిహారం వచ్చేలా చేస్తామని చెప్పారు.

చెరకు ధర నిర్ణయం వాయిదా

జిల్లాలో చెరకు పంటకు మద్దతు ధర నిర్ణయాన్ని వాయిదా వేశారు. బీమసింగి చక్కెర కర్మాగారం పరిధిలో సుమారు 11వేల టన్నులు, ఎన్‌సిఎస్ పరిధిలో 90వేల టన్నులు చెరకు దిగుబడి వస్తుందని కేన్ కమిషనర్ వివరించారు. చెరకు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చిన సంకిలి సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు చెప్పిన ధరలను జెడ్‌పి ఛైర్మన్, జిల్లా కలెక్టర్, ఎంఎల్‌ఎ శంబంగి అంగీకరించలేదు. రైతులకు మరింత ప్రయోజనం కలిగేలా ధరలను, ఇన్సెంటివ్‌ను పెంచాలని కోరారు. దీనిపై వచ్చే సోమవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, అందరి అభిప్రాయాలను తీసుకొని మద్దతు ధరను ఖరారు చేయాలని నిర్ణయించారు.

రబీకి నీళ్లిచ్చే పరిస్థితి లేదు

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ప్రాజెక్టుల్లో ఇన్‌ఫ్లో దృష్టిలో పెట్టుకొని రానున్న రబీకి సాగునీటిని అందించే పరిస్థితి లేదని తోటపల్లి, మడ్డువలస, తాటిపూడి రిజర్వాయర్ల ఇంజనీర్లు స్పష్టం చేశారు. కొన్నిచోట్ల ఖరీఫ్ లోనే నీళ్లు తగినంతగా ఇవ్వలేకపోయామని చెప్పారు. రబీకి నీటి విడుదల విషయంలో ముందే స్పష్టమైన ప్రకటన చేస్తే, రైతులు ప్రత్యామ్నాయ పంటలను వేసుకుంటారని సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరావు కోరారు. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, రానున్న రోజుల్లో జిల్లా త్రాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని జెడ్‌పి ఛైర్మన్ సూచించారు. దీనిపై వీలైనంత త్వరగా నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో సంయుక్త సమావేశాన్ని నిర్వహించి తగిన నిర్ణయం తీసుకోవాలని చెప్పారు.

ప్రతీ ధాన్యపు గింజా కొనుగోలు చేస్తాం

జిల్లాలో పండిన ప్రతీ ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ నెలాఖరుకు ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. ప్రతీ వాహనానికి జిపిఎస్ ఉంటుందని, అన్ని రైతు భరోసా కేంద్రాల్లో కూడా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. కొనుగోలుకు చేస్తున్న ఏర్పాట్లను సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి వివరించారు. జెడ్‌పి ఛైర్మన్ మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యమంతటినీ కొనుగోలు చేయాలని, సాధారణ రకాలతోపాటు, సూపర్ ఫైన్ రకాలను కూడా తీసుకోవాలని కోరారు. వీలైనంత త్వరగా ధాన్యం డబ్బులు చెల్లించాలని కోరారు.

రైతులకు అండగా ఉంటాం

వర్షాభావ పరిస్థితులను చూసి ఆందోళన పడవద్దని, రైతులందరికీ అండగా ఉంటామని జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సలహా మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని చోట్ల పంటకు నష్టం వాటిల్లిందని, వారికి పరిహారాన్ని అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులను ఆదుకొనే విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి కూడా ఉదారంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. చెరకు రైతులకు మేలు కలిగే విధంగా మద్దతు ధరను త్వరలో నిర్ణయిస్తామన్నారు. రబీలో నీటి సరఫరాపై అన్ని శాఖల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

సమస్యలపై అధికారులు శ్రద్ధ పెట్టాలి: జిల్లా కలెక్టర్

స్పందనకు 71 వినతులు

పాడేరు, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం స్పందనలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ తో కలిసి శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 71 ఫిర్యాదులను స్వీకరించారు. విద్యుత్ సమస్యలు, రోడ్డు నిర్మాణాలు అంగన్వాడీ భవనాలు, అటవీ హక్కు పత్రాలు పంపిణీ, వ్యక్తిగత సమస్యలుపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే, ఇంజనీరింగ్ విభాగాలు, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగాల్లో ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు.

స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని పాడేరు మండలం కుజ్జలి గ్రామస్తులు కించేయి నాగమణి, పాంగి రత్నకుమారి, కిల్లో సత్యవతి వినతి పత్రం సమర్పించారు.

పెదబయలు మండలం లింగేటి పంచాయతీ కేంద్రం నుండి కుంకం మామిడి గ్రామానికి రోడ్డు నిర్మించాలని సరైన రహదారి సదుపాయంలేక ఇబ్బందులు పడుతున్నామని పి.కొండబాబు, కె. మోహన రావు, పి. నరేష్ తదితరులు వినతి పత్రం సమర్పించారు.పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ డి. సంపాలు గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించాలని సర్పంచ్ గుల్లే అశ్విజ దరఖాస్తును అందజేసారు.

జి.మాడుగుల మండలం కోడాపల్లి పంచాయతీ తోటలగొంది గ్రామానికి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కొర్రా నూకరాజు, ఎం. చిన్నారావు వినతి పత్రం సమర్పించారు.

పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ పంతిర్భ గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించాలని కె. బాబూరావు, పి.కామేశ్వరరావు కోరారు.

పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ ఎస్. బొడ్డా పుట్టు గ్రామానికి బందవీధి నుండి వచ్చే విద్యుత్తు లైను ను ఎగు సోలములు గ్రామం మీదగా మార్చాలని జి. లింగమూర్తి, కె. మహేష్, కె. నాగేశ్వరరావు వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ వి .వి.ఎస్ శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు బి. కొండల రావు, పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్ , డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, సి.పి. ఓ. ఎస్ ఎస్ ఆర్ కె. పట్నాయక్, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 187 పనులకు రూ. 1,045.44 కోట్లు మంజూరు

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని 187 అభివృద్ధి పనులకు రూ. 1,045.44 కోట్లని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేశారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు వెల్లడించారు. తారువలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. జి.ఓ.నం: 788 ప్రకారం ఈ పనులకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి పరిపాలన ఆమోదం లభించిందన్నారు. త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. తమ శాఖకు చెందిన 115 రోడ్ల విస్తరణ చెయ్యడానికి రూ. 576.15 కోట్లు

మంజూరయ్యాయన్నారు. ఇదే శాఖకు చెందిన 72 వంతెనల నిర్మాణానికి రూ.469.29 కోట్లు మంజూరు చేశామన్నారు. 115 రోడ్లు విస్తరణ వల్ల 916 కిలోమీటర్ల మేర రోడ్లు బాగుపడతాయన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ స్వరాజ్య యోజన పథకం ఫేజ్-3 కింద మంజూరైన ఈ పనులకు అయ్యే వ్యయంలో కేంద్రం తమ వాటా కింద 60 శాతం భరించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 40 శాతం భరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఒకే సారి ఇన్ని రోడ్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ రోడ్ల పనులతో పాటు వంతెనల నిర్మాణం పూర్తయితే ప్రజలకు రహదారి కష్టాలు తీరుతాయన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి సీఎం కావడం తమ అదృష్టంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమ పనితీరుకి నిదర్శనమన్నారు.

నాగుల చవితి సందర్భంగా చెరుకు రైతులకు తీపి కబురు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ లో సహకార రంగంలో నడుస్తున్న అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న చోడవరం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రాంట్ రూపంలో జీవో విడుదల చేసినందుకు గాను గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కు, ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ మరియు పూర్వపు టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి కి చోడవరం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ నాగుల చవితి సందర్భంగా 12 కోట్ల 30 లక్షల రూపాయలు గ్రాంట్ రూపంలో చెరుకు రైతులకు ఉద్యోగులకు అందించడం జరుగుతుంది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా సుగర్ ఫ్యాక్టరీ రైతులకు 7 కోట్ల11 లక్షలు మరియు ట్రాన్స్పోర్ట్ కు 2 కోట్ల 19 లక్షలు మరియు 2022 - 2023 సీజన్ లో పనిచేసిన ఎంప్లాయిస్ కు 3 కోట్లు రూపాయలు గాను మొత్తం 12 కోట్ల 30 లక్షల రూపాయలు గ్రాంటు విడుదలకు సంబంధించిన జీవో వచ్చిందని శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ తెలియజేశారు... జీవో నెంబర్ .189/ తేదీ 16/11/2023 ఈ సందర్భంగా చోడవరం రైతుల తరపునుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డికి రైతులు మరియు ఉద్యోగులు తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ జీవోకు విడుదలకు సహకరించిన ఈ జిల్లా మంత్రులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు మరియు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ.

పాడేరు ఎమ్మెల్యే ఇంటి వద్ద బీజేపీ శ్రేణులు భిక్షాటన

పాడేరు, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పాలన లో ఎస్సి, ఎస్టీ ల సంక్షేమ పథకాలు 26 పథకాలు రద్దు చేసి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎస్టీ, ఎస్సి నిధులు దోచుకున్నారని ఎస్సి ఎస్టీ లు వైసీపీ ప్రభుత్వ పాలన లో భిక్షాటన చేసే పరిస్థితి ఏర్పడిందని అని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి (మాజి) రవికుమార్ పెనుమాక అన్నారు.

ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి,ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె డేవానంద్ ఆదేశాల మేరకు శుక్రవారం బిజెపి ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి(మాజి) రవికుమార్ పెనుమాక నాయకత్వంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇంట వద్ద బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు పాడేరు స్థానిక ఎమ్మెల్యే ఇంటి వద్ద భిక్షాటన చేసి నిరసన చేశారు, ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ లో రద్దు చేసిన 26 పథకాలు వెంటనే అమలు చేయాలని,ఎస్సి ఎస్టీ ల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఎస్సి ఎస్టీ లకు ప్రభుత్వం ఎస్ ఎస్ ఎఫ్ టీ ఎఫ్ డీసీ నుండి రుణాలు మంజూరు చేయాలని, రాష్ట్రంలో దళిత గిరిజన లు పై దాడులు ఆపాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తలారి సింగి వద్ద స్థానిక ఎమ్మెల్యే ఇంటికి వెళుతున్న బీజేపీ నిరసన చేస్తున్న నాయకులను పోలీసులు అడ్డుకున్నారు, తాము వినతిపత్రం స్థానిక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కి ఇంటికి వెళ్లి భిక్షాటన చేసి వినతిపత్రం అందిస్తామని చెప్పినా పోలీసులు అడ్డుకున్నారు పాడేరు ఎమ్మెల్యే లేకపోవడంతో పాడేరు సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో , అరకు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణ, డా.రాఘవేంద్రరావు, బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినుములు గోపాల పాత్రుడు, బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి , గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య ,గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు అనతయ్య, ముంలంపాక రమణ,పాంగి వెంకటరమణ, ఎస్సి మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తమ జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం వై వీ సుబ్బారెడ్డి తో కలిసి వీక్షిస్తున్న స్వరూపానందేంద్ర స్వామీజీ విశాఖపట్నం. (విశాఖ సమాచారమ్)

జీవీఎల్‌ను కలిసిన స్టీల్‌ప్లాంట్ ఎగ్జిక్యూటివ్స్ మరియు వర్కర్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావును విశాఖ స్టీల్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్స్ మరియు వర్కర్స్ యూనియన్ సీనియర్ ప్రతినిధులు స్టీల్ ప్లాంట్ పనితీరు మెరుగుపర్చుటానికి అత్యవసరంగా అవసరమైన నిర్ణయాలకు సంబంధించి సహకారం నిమిత్తమై కలిసారు. వివిధ అంశాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి కావలసిన సహాయ నిమిత్తమై ఎంపీ జీవీఎల్ సహాయాన్ని అర్థించారు.

ఇటీవల స్టీల్ ప్లాంట్ యొక్క ప్రైవేటీకరణ ఆగిపోయిందని బిజెపి ఎంపీ జీవీఎల్ పత్రికాముఖంగా ప్రకటించిన నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ స్వయం సమృద్ధికి వచ్చు లాభాల బాట పట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉన్నదని జీవీఎల్ స్పష్టం చేసిన నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన చర్యల గురించి, తీసుకోవాల్సిన నిర్ణయాల గురించి, త్వరలో జరుగనున్న బోర్డు మీటింగ్ లో చర్చించాల్సిన వివిధ అంశాల గురించి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతినిధులు ఎంపీ జీవీఎల్ తో కూలంకషంగా చర్చించారు.

ఇప్పటికే తాను పనితీరు మెరుగుపర్చటానికి కేంద్రప్రభుత్వంలో మంత్రులతో, అధికారులతో, ఎన్ఎండిసి యాజమన్యంతో, ఆర్ఐఎన్ఎల్ బోర్డు సభ్యులతో, ఆర్ఐఎన్ఎల్ చైర్మన్ తో అనేక మార్లు మాట్లాడానని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగేలా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా తాను అన్ని విధాలా ప్రయత్నిస్తానని జీవీఎల్ వారికి భరోసా ఇచ్చారు.

దీనిపై స్టీల్ ప్లాంట్ సంఘాల వారు మరియు స్టీల్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ మరియు ఎగ్జిక్యూటివ్ యూనియన్ ప్రతినిధులు జీవీఎల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సంగీతం మానసిక ప్రశాంతతకు దోహదపడుతుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సంగీతం మానసికప్రశాంతతకు దోహద పడుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఈ రోజు ఏయూలోని ఏయూ- సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ -మ్యూజిక్ ప్రొడక్షన్ విభాగంలో నాక్ విజయోత్సవ వేడుకలు, సెయింట్ లూక్స్ స్టూడియో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకల్లో ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతనంగా అభివృద్ధి చేసిన కంప్యూటర్ ల్యాబ్, ఆడియో లాబ్, వీడియో ఎడిటింగ్ ల్యాబ్లను పరిశీలించారు. ఏడాది కాలంలో తొలి రెండు దశల్లో చేసిన అభివృద్ధిని ప్రత్యక్షంగా వీక్షించి అభినందించారు. యువతలో సంగీతం పట్ల అభిరుచి, ఆసక్తి పెరుగుతోందని వీరికి నూతన అవకాశాలను చూపే విధంగా ఈ కోర్సును నిలుస్తున్నాయి నార్లు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమ శిక్షణ అందించడం ఎంతో గర్వకారణమన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం అఖిల భారత స్థాయిలో ఏయూ నాక్ ఏ ప్లస్ ప్లస్, 3.74 సిజిపిఏ సాధించడం పట్ల సెయింట్ లూక్స్ సంస్థల నిర్వాహకులు ఆశీర్వాద్ లూక్, ప్రీతం లూక్ లు సంతోషం వ్యక్తం చేస్తూ వీసీ ప్రసాద రెడ్డిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూపించారు. ఇటీవల ఏయూను సందర్శించిన నాక్ సభ్యులు ఆడియో ఇంజనీరింగ్, మ్యూజిక్ ప్రొడక్షన్ విభాగాన్ని సందర్శించి ఇక్కడి వసతులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రత్యేకంగా అభినందించిన విషయాన్ని వివరించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో ఇటువంటి అత్యున్నత ప్రమాణాలతో వసతులను కల్పించడం పట్ల కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర రథాల ద్వారా విస్తృత ప్రచారం

పాడేరు, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయటానికి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మూడు వాహనాలు జిల్లాకు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాష్ట్ర గవర్నర్ అరకులో ఈ వాహనాలను లా0చనంగా ప్రారంభించారని, ఆ రోజు నుండి వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ వరకు జిల్లాలోని 16 మండలాలలో గల 329 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయటం జరుగుతుందన్నారు. ఇందులో ముఖ్యంగా పీఎం ఉజ్వల యోజన, ముద్రా రుణాలు, స్టార్ట్ అప్ ఇండియా, అయుష్మాన్ భారత్, పీఎం అవాస్ యోజన, స్వచ్ భారత్ అభియాన్, జన ఔషధి, డిజటల్ పేమెంట్, ఖేలో ఇండియా, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, దీనదయాళ్ అంత్యోదయ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్, పీఎం పోషణ్ అభియాన్, జల జీవన్ మిషన్, తదితర పథకాల గూర్చి ప్రచారం చేయటం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మన జిల్లాకు విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డిప్యూటి చైర్మన్ అయిన దుర్గేశ్ కుమార్ దూబేను నోడల్ అధికారిగా కేంద్రం నియమించిందని, కేంద్ర సమాచార ప్రసార శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని కలెక్టర్ వివరించారు. ఈ వాహనంలో ఒక ఎల్ఇడి స్క్రీన్, సిసి టివి కెమరా, సౌండ్ సిస్టం, 100 ఎంబిపిఎస్ కెపాసిటీతో వైఫై, స్టేజి, స్టాండులు, హాలోజెన్ ఫ్లడ్ లైట్, జనరేటర్ ఉంటాయి వాహనం చుట్టూ వివిధ పథకాలు ప్రస్పుటించే విధంగా హోర్డింగులు ఉంటాయి.

మూడు వాహనాలతో జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది విధంగా ప్రచార షెడ్యూల్ చేయటం జరిగింది.

వాహనం నంబర్ TS04 UA 5706 1.పాడేరు (2 6 గ్రామాలు), 2.జికే వీధి (16) 3.కొయ్యూరు (33). 4.చింతపల్లి (17) 5.అనంతగిరి (24).

AP37 TC 4118 6. అరకు వేలీ (14). 7.ముంచింగిపుట్టు (23) 8. పెదబయలు (23) 9. హుకుంపేట (33).

TS04 UB 9568 10. రంపచోడవరం (19) 11. మారేడుమిల్లి (12) 12. రాజవొమ్మంగి (19). 13. అడ్డతీగల (22) 14. వై. రామవరం (17). 15. తేపీపట్నం (14) 16. గంగవరం (17).

కులగణనపై 18న రౌండ్ టేబుల్ సమావేశం

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 27 నుంచి వారం రోజులపాటు కులగణన సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీచేసిందని, ఈ సర్వేపై వివిధ కులాలకు చెందిన కార్పొరేషన్ డైరక్టర్లు, కుల సంఘాల పెద్దలకు ఈ సర్వేపై అవగాహన కల్పించి వారి నుంచి తగిన సూచనలు, సలహాలు స్వీకరించే నిమిత్తం ఈనెల 18వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎన్.నాగలక్ష్మి వెల్లడించారు. బి.సి, ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ తదితర ప్రభుత్వ సంక్షేమ శాఖల అధికారులు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిదులు ఈ సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676